/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
08-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 280
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, బుధవారం, తిథి. దశమి ఉ.08.23 వరకు, నక్షత్రం: పుబ్బ, సా:07.19 వరకు, వర్జ్యం: ఉ.03.19-05.05 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.37-12.22 వరకు, రాహుకాలం: ఉ.11.59-01.24 వరకు

## 'ప్రళయ్' పరీక్ష సక్సెస్



బాలాసోర్ : ఉపరితలం నుండి ఉపరితలానికి దూసుకువెళ్లే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ మిసైల్ ప్రళయ్ ప్రయోగం విజయవంతమైంది. ఒడిశా తీరంలోని అబ్దుల్ కలామ్ దీవి నుండి మంగళవారం ఉదయం 9.50 గంటలకు ఈ క్షిపణిని ప్రయోగించినట్లు రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఈ క్షిపణిని డిఫెన్స్ రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డిఒ) అభివృద్ధి చేసింది. 350 నుండి 500 కిలోమీటర్ల వరకు ఉన్న లక్ష్యాలను ప్రళయ్ చేధించగలదని, దీని పేలోడ్ కెపాసిటీ 500 నుంచి 1000 కిలోలు ఉంటుందని ఓ అధికారి వెల్లడించారు. నియంత్రణ రేఖ(ఎల్ఒసి), వాస్తవాదీన రేఖ (ఎల్ఎసి) వద్ద ఈ క్షిపణిని మోహరించనున్నట్లు ఆయన తెలిపారు.



## బీజేపీ అధికారంలోకి వస్తే
# బీసీ వ్యక్తినే సీఎం

నీళ్లు,నియామకాలపై మోసం చేసిన బీఆర్ఎస్
బీఆర్ఎస్, కాంగ్రెస్ నాణానికి బొమ్మాబొరుసు
లిక్కర్ అవినీతిలో ఎవరినీ వదిలి పెట్టేది లేదు
పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం
ఒక తరం భవిష్యత్‌ను బీఆర్ఎస్ నాశనం చేసింది
హైదరాబాద్ బీసీ సభలో మోడీ పిలుపు



**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నీళ్లు, నిధులు, నియామకాలపై బిఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరుల య్యారని ప్రధాని ..మిగతా 2లో



## రెండో విడత భారత్ జోడో యాత్రకు కాంగ్రెస్ సిద్ధం

భారత్ జోడో యాత్ర 2.0 పాదయాత్ర డిసెంబర్ 2023- ఫిబ్రవరి 2024 మధ్య ఉండే అవకాశం 2



## మాకు ఓపిక లేదు..

ఆ పొగను అరికట్టండి..
సుప్రీం సీరియస్ వార్నింగ్..
ఎంత మంది పిల్లలు నెబ్యులైజర్లపై ఉన్నారు.? 2



## ఆగం కాకండి..
# ఆలోచించి ఓటేయండి

### అందరి బాగు కోరేది బీఆర్ఎస్ మాత్రమే

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కైలాసంలో పెద్ద పాము మింగినట్లే
ప్రైవేటీకరణ పార్టీ బీజేపీ
నా ఇంటి బిడ్డ బాల్క సుమన్ గెలిపిస్తే మరింత అభివృద్ధి
మందమర్రి సభలో సీఎం కేసీఆర్

**మందమర్రి, నవంబర్ 7 (మనం న్యూస్):** ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటును ఆలోచించి వినియోగించుకోవాలి.. ఆగం కాకండి.. ఈ ఒక్క ఓటే మీ తలరాతలను నిలబెడుతుందని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలంది బాగు కోరేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కైలాసంలో పాము మింగినట్లేనని, ఇక ప్రైవేటీకరణ పార్టీ బిజెపి సంగతి సరే సరని వ్యాఖ్యానించారు. మంగళవారం చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆగమాగం కావద్దని అభ్యర్థి చరిత్ర ఆలోచించి ఓటు వేయాలన్నారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణ నయ వంచనకు గురైందని, అప్పటి పాలకుల చేతుల్లో నలిగిపోయిన తెలంగాణను కొట్లాడి ..మిగతా 2లో



## ఆలోచించి ఓటు వేయాలి

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మీ ఆయుధం

ఆగమాగం కావద్దు...
ప్రజలే గెలవాలే
కాంగ్రెస్ వస్తే దళారులదే రాజ్యం
సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో



## రండి చర్చకు సీట్లు సిద్ధం

అమిత్ సవాల్‌ను స్వీకరించిన సిఎం భూపేష్

**రాయ్‌పూర్, నవంబర్ 7 :** చతీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ కొనసాగుతుండగా ఆ రాష్ట్ర సిఎం భూపేష్ బఘేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిజెపి, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విసిరిన సవాల్‌కు భూపేష్ బఘేల్ అంగీకరించారు. గత ఐదేండ్లుగా తాను చేసిన అభివృద్ధి, 15 ఏండ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధమని ప్రకటిం చారు. 15 ఏండ్లుగా మీ హయాంలో వెలుగుచూసిన కుంభకోణాలు, ఐదేండ్లలో తాము చేసిన పనులపై చర్చ జరగాలని భూపేష్ బఘేల్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. నల్ల రంగు సోఫాపై ఇరువైపులా అమిత్ షా, భూపేష్ బఘేల్ పేర్లున్న ఫొటోను కూడా ఆయన ట్వీట్ చేశారు. చర్చా వేదిక, సమయం, ప్రదేశం గురించి మీరు ఇంకా వెల్లడించలేదని, అయితే ప్రజలు మాత్రం ఇప్పటికే వేదికను సిద్ధం చేశారని రాసుకొచ్చారు.

## నీకు ఓటు వేసినోడికే ఓటు ఉండాలా..



నీకు వేస్తే మంచి ఓటు.. లేదంటే దొంగ ఓటా...
మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల
ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..

**ఖమ్మం, నవంబర్ 7 (మనం న్యూస్):** నీకు ఓటు వేసినోడికే ఖమ్మంలో ఓటు ఉండాలా... వేరే వాడికి ఓటు ఉండొద్దా అని తుమ్మల నుద్దేశించి ఖమ్మం బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం 12, 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీ నందు రాయల శేషగిరిరావు, జక్కంపూడి వీరభద్రం, నలజాల రవి అధ్వర్యంలో ఏర్పాటు చసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. నీకు ..మిగతా 2లో

వివరాలు.. 2లో



## కేసీఆర్ పాలన అవినీతిమయం

కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే బాగుపడ్డది
ఈటల రాగానే కేసీఆర్ ఉరికిండు
రాములోరి పెళ్లికి ఎందుకురాలే? : కిషన్‌రెడ్డి

## ఏదో ఒక రోజు సీఎం అవుతా..

కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి పద విపై కీలక వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఏదో ఒక రోజు సీఎం అవుతానని ఆయన అన్నారు. కానీ నాకు సీఎం కావాలని లేదని కోమటిరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో ..మిగతా 2లో

## ధరణి కంటే మెరుగైన వ్యవస్థను తీసుకొస్తాం..



కేసీఆర్ ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్
పాలమూరు జిల్లాను ఆదుకుంది కాంగ్రెస్సే
కేసీఆర్ చేసిందేమీ లేక అబద్దాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నారన్నారు
టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**పాలమూరు, నవంబర్ 7 (మనం న్యూస్):** పాలకుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. గద్వాలలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో రేవంత్ ప్రసంగించారు. ఈ ప్రాంతాన్ని కేసీఆర్ సంపూర్ణంగా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆరోపించారు. మేము నిర్మించిన ప్రాజెక్టులతో ఈ ప్రాంతానికి కష్టాలు వచ్చాయా కేసీఆర్ అంటూ రేవంత్ ప్రశ్నించారు. పాలమూరు జిల్లాను ఆదుకుంది కాంగ్రెస్సేనని ఆయన అన్నారు. కేసీఆర్ చేసిందేమీ లేక అబద్దాలతో ప్రజలను నమ్మించాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్‌కు ..మిగతా 2లో

## ఉరుములు మెరుపులతో వర్షాలు

తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.. ఐఎండి హెచ్చరిక 2



## జనసేన పార్టీ అభ్యర్థుల ఖరారు

ఎన్నికల్లో ఎనిమిది చోట్ల నుంచి పోటీ

**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం అభ్యర్థులను ఖరారు చేశారు. రాష్ట్రంలో మొత్తం ఎనిమిది నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. అందులో కూకట్‌పల్లి నుంచి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, తాండూరు ..మిగతా 2లో

## స్ట్రాంగ్ రూమ్‌లో ఓటింగ్ ఇవిఎంలే భద్రపర్చాలి !

20లోగా ఓటరు కార్డులను ముద్రించాలి
కేంద్ర ప్రత్యేక పరిశీలకుడు అజయ్ వి.నాయక్
ప్రలోభాల కట్టడికి ఇసి ప్రత్యేక ఏర్పాట్లు
వ్యయ పరిశీలకుడి ఫోన్ నంబరు 76708 39762




**హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్):** పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల వివరాలున్న ఇవిఎంలను భద్రపరి చే స్ట్రాంగ్ రూములలో మరే ఇతర ఇవిఎంలను భద్రపరచడానికి వినియోగించకూడదని కేంద్ర ప్రత్యేక పరిశీలకుడు అజయ్ వి. నాయక్ రాష్ట్ర పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడానికి పలు విలువైన సూచనలిచ్చారు. ఓటరు కార్డుల ముద్రణ నవంబరు 20వ తేదీకల్లా పూర్తయిపోవాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నియమ,నిబంధనలు అమలయ్యేది అట్టడుగుస్థాయిలోనే అయినందు వల్ల పోలింగ్ విధులు నిర్వహిస్తున్న వారిలోక్షేత్రస్థాయి సిబ్బందికి చివరి నిమిషం వరకు శిక్షణ ఇస్తూనే ఉండాలని మరో కేంద్ర ప్రత్యేక ..మిగతా 2లో

### మంచిమాట

కోపం హద్దులు దాటుతున్నప్పుడు మాటలతో సమాధానాన్ని ఎప్పుడూ చెప్పకండి. మీ మౌనానికి మించిన సమాధానం మరొకటి లేదు.

శుభోదయం

## రెండో విడత భారత్ జోడో యాత్రకు కాంగ్రెస్ సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

నిస్తేజంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' ఊపు తీసుకువచ్చింది. మొదటిదశ సెప్టెంబర్ 7, 2022 న తమిళనాడులోని కన్యాకుమారి నుండి ప్రారంభమైంది. దాదాపు 4,080 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ, యాత్ర జనవరి 2023లో జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్లో ముగిసింది. మొత్తం 12 రాష్ట్రాల్లోని 75 జిల్లాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల గుండా 126 రోజుల పాటు సాగింది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి మంచి మైలేజ్ ఇచ్చింది. రాహుల్ గాంధీ పాదయాత్రలో భాగంగా యువత, ఉద్యోగులు, రైతులతో మమేకమయ్యారు. పలు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఆయా రాష్ట్రాల్లోని కాంగ్రెస్ నేతలు జోడో యాత్రలో రాహుల్ వెంట నడిచారు. ఇదిలా ఉంటే మొదటి విడత యాత్ర ద్వారా వచ్చిన ప్రజాస్పందనను మరోసార రిపీట్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో లోకసభ ఎన్నికల ముందు ఈ యాత్ర ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అంతకుముందు కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా రెండో విడత జోడో యాత్రకు ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించారు. భారత్ జోడో యాత్ర 2.0 పాదయాత్ర డిసెంబర్ 2023- ఫిబ్రవరి 2024 మధ్య ఉండే అవకాశం ఉంది. పాదయాత్రతో పాటు వాహనాల ద్వారా యాత్రను నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. మొదటి యాత్ర దేశంలోని దక్షిణం నుంచి తూర్పు వైపు సాగితే, ఈసారి తూర్పు నుంచి పడమర వైపు భారత్ జోడో యాత్ర ఉండే అవకాశం ఉంది. గతేడాది యాత్రలో రాహుల్ గాంధీ దేశంలోని నిరుద్యోగం, ద్రవ్యోల్బణం మీద కేంద్రంలోని బీజేపీ పార్టీపై విరుచుకుపడ్డారు. ఈ యాత్ర తర్వాత జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల ముందు దేశంలో కాంగ్రెస్ వేవ్ ఏర్పడేలా యాత్రను ప్లాన్ చేస్తోంది గ్రాండ్ ఓల్ పార్టీ.

## మాకు ఓపిక లేదు..

న్యూఢిల్లీ, నవంబర్ 7 : ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై ఈరోజు సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఇది పూర్తిగా ప్రజల్ని చంపేస్తోందని, ఎంత మంది పిల్లలు నెబ్యులైజర్లపై ఉన్నారు.? అంటూ ప్రశ్నించింది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనాన్ని నిషేధించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. దీనిపై శుక్రవారం తదుపరి విచారణ జరగనుంది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, సుధాన్షు ధులియాలతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు ప్రోత్సహాకాలు ఇచ్చినా, బలవంతపు చర్యలు తీసుకున్నా, ఎలాగైనా సరే పంట వ్యర్థాల దహనం ఆగాల్సిందే అని స్పష్టం చేసింది. నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఉద్దేశిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రతీసారి దీన్ని రాజకీయం చేయరాదని, ప్రతీ ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్య కోరల్లో నలిగిపోకూడదని తక్షణమే ప్రభుత్వాలు పని ప్రారంభించాలని సుప్రీం ఆదేశించింది. ఈ విషయంలో మాకు ఇంకా ఓపిక లేదని సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించిన కోర్టు, కాలుష్య నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని పంజాబ్, హర్యానా, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాలను అక్టోబర్ 31న ఆదేశించింది. ఢిల్లీ, పొరుగు రాష్ట్రాల ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సీఏక్యూఎం) సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. అయితే వ్యవసాయ వ్యర్థాల దహనం 40 శాతం తగ్గాయని నివేదిక సూచించినప్పటికీ.. ఢిల్లీ కాలుష్యంలో మార్పు ఎందుకు కనిపించడం లేదని సుప్రీం ప్రశ్నించింది.

పంజాబ్, ఢిల్లీలలో ఆప్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. ఈ మంటలు ఎందుకు ఇంకా కొనసాగుతున్నాయని ఢిల్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 'మీరు నిందల్ని మార్చలేదు.. ఇది పూర్తిగా ప్రాణాలను తీయడమే, ఢిల్లీలో పరిస్థితి చూడండి, ఎంత మంది పిల్లలు నెబ్యులైజర్లపై ఉన్నారో' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

ప్రతీ ఏడాది నాలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా పంజాబ్ రాష్ట్రంలో 30లక్షల ఎకరాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల ఢిల్లీ వాయు కాలుష్యంలో చిక్కుకుంటోంది. ఇదిలా ఉంటే కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వ వాహనాల సరి-బేసి విధానాన్ని ప్రవేశపెట్టింది. అయితే బస్సులు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి, వాటిని సగం సామర్థ్యంతో నడపండి, ఘన వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశించింది.

## జనసేన పార్టీ అభ్యర్థుల ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి నేమూరి శంకర్గౌడ్, కోదాడ నుంచి మేకల సతీష్ రెడ్డి, నాగర్కర్నూల్ నుంచి వంగ లక్ష్మణ్‌గౌడ్, ఖమ్మం నుంచి మిర్యాల రామకృష్ణ, కొత్తగూడెం నుంచి లక్కినేని సురేందర్‌రావు, వైరా (ఎస్టి) నుంచి డా.తేజావత్ సంపత్ నాయక్, అశ్వారావుపేట(ఎస్టి) నుంచి ముయబోయిన ఉమాదేవిలను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎనిమిది నియోజకవర్గాల నుంచి పోటీ చేయబోతున్న జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్కళ్యాణ్ అభినందనలు తెలిపారు.

# ఆగం కాకండి.. ఆలోచించి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చుకున్నామన్నారు. సమైక్యాంధ్ర పాలనకు ప్రస్తుత బిఆర్ఎస్ పాలనకు ఎలా ఉందో ప్రజలు గ్రహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నల్ల బంగారం అయినా బొగ్గును వెలికితీయ చాతకాక 49 శాతాన్ని కేంద్రానికి కట్టబెట్టిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దేనని కెసిఆర్ తెలిపారు. సింగరేణి కార్మికులకు వెయ్యి కోట్ల లాభాలను పంచుతున్న ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని సింగరేణి కార్మికులకు 39 శాతం లాభాల వాటాను పంచి ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందేనని ఆయన అన్నారు. ప్రైవేటీకరణకు పెట్టింది పేరు బిజెపి పార్టీ అని బిజెపి పార్టీకి ఓటేస్తే దేశాన్నీ మోడీ అమ్ముకుంటాడని మత చిచ్చులు పెట్టే బిజెపిని తెలంగాణలో అడుగుపెట్టనివ్వద్దని కెసిఆర్ పేర్కొన్నారు. రైతులను అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వం తమదని రైతుబంధు పేరు పెట్టి రైతులను ఆదుకున్న ప్రభుత్వమన్నారు. రైతుబంధు పథకాన్ని బందు పెడదామన్న కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ధరణి పోర్టల్ ద్వారా రైతులకు మేలు జరుగుతుందని ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ రాష్ట్రంలో దళారులు మొదలవుతారని దళారుల రాజ్యం రాకుండా ఉండాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండాలన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని వివరించారు. ఈ ఎన్నికల్లో సూట్ కేసులు తెచ్చినోళ్ళు కావాలో లేక తెలంగాణ ఉద్యమకారుడు కావాలో చెన్నూరు ప్రజలు గ్రహించుకోవాలన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో బాల్క సుమన్ గెలిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని బాల్క సుమన్ తన ఇంటి బిడ్డని బాల్క సుమన్‌కు కితాబిచ్చారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి చెన్నూరులో సుమన్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఆశీర్వాద సభలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నడిపెల్లి దివాకర్ రావు ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎమ్మెల్యే అరవింద్ రెడ్డి తోపాటు ఫిలిం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పుష్కారి రామ్మోహన్‌రావు మాజీ ఎమ్మెల్సీ వెంకట్‌రావు టీ బిజికేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీకు ఓటు వేసినోడికే ఓటు ఉండాలా..

(మొదటిపేజీ తరువాయి)

ఓటు వేస్తే అది మంచి ఓటు.. వెయ్యకుంటే అది దొంగ ఓటా అంటూ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపై పువ్వాడ ఫైర్ అయ్యారు. భారత రాజ్యాంగ ప్రకారం 18సంవత్సరాలు నిండిన ఎవరైనా ఓటు హక్కును తమకు అనుకూలమైన చోట వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉందన్నారు. మాకు మమత మెడికల్ కళాశాల ఉన్నందున కొత్తగా చేరిన విద్యార్థులు 18సంవత్సరాలు నిండిన వారు తొలి సారి ఓటు వచ్చిన వారు ఇక్కడ హాస్టల్‌లో ఐదేళ్లు ఉంటారు కాబట్టి వారి ఇష్ట ప్రకారం వారు ఇక్కడ ఓటును నమోదు చేసుకున్నారన్నారు. అది వారి వ్యక్తిగత ఇష్టం.. కావాలి అనుకుంటే ఇక్కడే నమోదు చేసుకుంటారు.. వొద్దు అనుకుంటే నమోదు చేసుకోరు అని స్పష్టం చేశారు. దీన్ని సాకుగా చూపి మమత ఆసుపత్రిలో 3వేల ఓట్లు ఉన్నాయని అవివేకం, సిగ్గులేకుండా మాట్లాడటం సరైంది కాదన్నారు. నీకు ఓటు వేస్తే మంచి ఓటు లేదంటే అది దొంగ ఓటు అవుతుందా అని ప్రశ్నించారు .కేవలం కక్ష పూరితంగానే మమతలో విద్యార్థులు నమోదు చేసుకున్న ఓట్లను కొందరు వ్యక్తులను పోగేసి ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. ఖమ్మంలో గెలవడం కోసం వ్యక్తిగత దూషణలకు దిగి అదం పాతాళానికి దిగజారిపోతున్నావు.. నాలాంటి యువకుడు, ఉత్సాహ వంతుడు, పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు అజయ్‌ని ఓడించడానికి అబద్ధాలు ప్రచారం చేస్తున్నావని వ్యాఖ్యానించారు. ఓటమి నీ కళ్ళ ఎదుట కనిపించే సరికి ప్రస్టేషన్ ఫ్రస్టేషన్ ను తట్టుకోలేక నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు అని ధ్వజమెత్తారు. నీకు 40ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకుంటున్న నువ్వు దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. నీ అనుభవంతో ప్రజలను ఒప్పించుకో.. మెప్పించుకో ఓట్లు వేయించుకో.. గెలవలేము అని తెలిసి ఇలా వ్యక్తిగత ఆరోపణలు చేసి నీ స్థాయిని నువ్వే దిగజార్చుకుంటున్నావు.. బట్ట కాల్చి మొహం మీద వేస్తా.. బురద జల్లుత కడుక్కో అంటే సరిపోదు వీటన్నిటికీ నువ్వు సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.. నువ్వా చేసే పిచ్చి ప్రేలాపనలు, పిచ్చి పుస్తకాలపై న్యాయపోరాటం చేస్తా.. నువ్వు చేసిన అసత్య ఆరోపణలన్నీ జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నా మీద నిందలు, ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మి నీకు ఓట్లు వేస్తారని బ్రమ పడుతున్నావు... ఇవన్నీ ప్రజలు నమ్మరు.. ప్రజలకు అన్ని తెలుసు.. నేను ఇక్కడి బిడ్డను ఇక్కడే ఉన్న.. ప్రజలతో ఉన్న.. అజయ్ అంటే ఎంతో వాళ్లకు తెలుసు.. నన్ను కడుపులో పెట్టుకుని సాదుకుంటారు అని అన్నారు. నువ్వా చెప్పే మాటలు, ఆరోపణలు వారు నమ్మకపోగా నిన్ను చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్‌లు కొత్తపల్లి నీరజ, చిరమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, మారగాని సుదర్శన్, రామారావు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# కేసీఆర్ పాలన అవినీతిమయం

గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 7 (మనం న్యూస్): ఆత్మబలిదానాలు, అమరుల త్యాగం, సబ్బండ తెలంగాణ ప్రజల పోరాటంతో సాధించుకున్న తెలంగాణ నేడు ఒక్క కుటుంబం కోసమే అన్న చందంగా మారిందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారంనాడు గజ్వేల్ నియోజకవర్గ బీజేపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కోట మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుర వీధుల మీదుగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కమీషన్‌ల కోసం కట్టిన కాళేశ్వరం చివరకు సీఎం కేసీఆర్ ఫామ్‌హౌజ్ కోసమే అన్న చందంగా మారిందన్నారు. కాళేశ్వరంలోని నీళ్ల ఎర్రవల్లిలోని సీఎం ఫామ్‌హౌజ్‌కే వస్తున్నాయన్నారు. మోసం చేయడం కేసీఆర్ నైజమని, నాడు పార్టీని విలీనం చేస్తానని, మరోమారు రాజకీయాలు తనకొద్దని, ఇంకోమారు దళితున్ని సీఎం చేస్తానంటూ అందరినీ మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలను ఏనాడూ పట్టించుకోలే.. ఏనాడూ కలవలే.. ఎన్నికలు రాగానే మళ్లీ ముందుకు వస్తున్నాడని ప్రజలు జాగరూకతతో ఉండాలన్నారు. మజ్లీస్ దావత్‌లకు క్రిస్టియన్‌ల విందుకు వెళ్లేందుకు తీరిక ఉన్న సీఎంకు భద్రాద్రిలో రాములోరి కళ్యాణానికి వచ్చే తీరిక లేకుండాపోయిందన్నారు. గజ్వేల్‌కు ఈటల రాజేందర్ వస్తున్నాడని తెలియగానే ఓటమిని ముందే ఊహించి కేసీఆర్ కామారెడ్డికి పారిపోయాడన్నారు. కేసీఆర్ ఎక్కడికి వెళ్లినా ఈమారు ఓటమి తప్పదన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకున్న కేసీఆర్ కుటుంబం భూములు, బంగ్లాలు కొంటుందని, అవినీతిమయమైన కల్వకుంట్ల కుటుంబాన్ని ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముమ్మాటికీ బీజేపిదే అధికారమని, ఏ పార్టీతో పొత్తు పెట్టుకోము, భవిష్యత్తులో కూడా ఆ పరిస్థితి రాదన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందారని, బిఆర్ఎస్ పాలన చూసి అసహ్యించుకుంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఎప్పుడు ఈ పాలనకు చర మగీతం పాడుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌ను బొందపెట్టే శక్తి కేవలం బీజేపికి మాత్రమే ఉందన్నారు. నాయ కుల్లో స్వార్థం ఉండొచ్చు కానీ, ప్రజలంతా ఏకపక్షంగా బీజేపీవైపే ఉన్నారన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ అహంకారాన్ని అణచాల్సిన అవసరం ఉందని, రాక్షస పాలనను పారద్రోలేందుకే మీ అందరి కోరిక మేరకు ఇక్కడికి వచ్చానన్నారు. కేసీఆర్ కుటుంబానికి, తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నిక అని, కేసీఆర్ అహంకారానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో ధర్మమే గెలుస్తుందన్నారు.




### భారీగా హాజరైన జనం

ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు రావడంతో బీజేపి శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపించింది.

# బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తినే సీఎం

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారని, అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తామని మోదీ హెచ్చరించారు. 'బీసీల ఆకాంక్షలను బిఆర్ఎస్ఎప్పుడూ పట్టించుకోలేదు. తెలంగాణలో వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యువతను మోసం చేస్తున్న బీఆర్ఎస్ వెళ్లిపోవాలా, వద్దా అని ప్రశ్నించారు. . మీ ఆశీర్వాదంతోనే నేను ప్రధాని అయ్యాను. నేను ప్రధాని అయ్యేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అయ్యింది. అదే సంకల్పంతో తెలంగాణకు బీసీ సీఎం అవుతారు. ఇక్కడి నుంచే తెలంగాణకు బీసీ సీఎం రాబోతున్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీపైనే విశ్వాసంతో ఉన్నారు. ఈ నెలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారు. 9 ఏళ్లుగా విరోధి అధికారంలో ఉన్నారుని మోదీ అన్నారు. తెలంగాణలో మార్పు తుఫాన్ కనిపిస్తోంది. తెలంగాణ సర్కార్ బీసీలను పట్టించుకోవడం లేదు. బీఆర్ఎస్‌కు తన కుటుంబమే ప్రాధాన్యత. కాంగ్రెస్ పార్టీకి సీ టీమ్ బీఆర్ఎస్. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటే. అవినీతి, కుటుంబపాలన, బుజ్జగింపు రాజకీయాలు వారి లక్షణాలు. బీసీల ఆకాంక్షలను పట్టించుకునేది బీజేపీ మాత్రమే. బీసీలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది కూడా బీజేపీ నేత. ఇక్కడి నేతలు మోదీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో ఇక్కడి నేతలకు సంబంధం ఉంది. విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలను తిడుతున్నారు. జనాన్ని దోచుకున్న వారు.. ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాల్సిదే. రాష్ట్రాన్ని దోచుకోవాలన్నదే బిఆర్ఎస్, కాంగ్రెస్ లక్ష్యం. వారి పిల్లలకు దోచిపెట్టడమే వాళ్ల పని. మీ పిల్లల భవిష్యత్ వారికి ఏ మాత్రం పట్టదు. ఒక తరం భవిష్యత్‌ను ప్రభుత్వం నాశనం చేసింది. అబ్దుల్ కలామ్‌ను వాజ్‌పేయీ రాష్ట్రపతిని చేశారు. పీఏ సంగ్మా, బాలయోగిని స్పీకర్ చేసింది బీజేపీనే. రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిని చేసింది బీజేపీనే. గిరిజన మహిళ ద్రౌపతి ముర్మును రాష్ట్రపతిని చేసింది బీజేపీనే. ఓబీసీని అయిన నన్ను ప్రధానిని చేసింది బీజేపీనే. మెడికల్, డెంటల్ కాలేజీల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్ కల్పించామని మోదీ తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామన్న మాట గాలిమూటగా మారిపోయింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ నేతలను విడిచిపెట్టామని కాంగ్రెస్ నేతలు మాపై ఆరోపణలు చేస్తున్నారు. అవినీతి సొమ్ము తిన్న ఏ ఒక్కరినీ వదిలేది లేదు. అవినీతి చేసిన వారిని కచ్చితంగా జైలులో వేస్తాం.' ప్రధాని మోదీ హెచ్చరించారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఈ ప్రభుత్వం అతి పెద్ద మోసం బీసీలకు చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలను ఎప్పుడూ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. వారు ఎప్పుడూ తమ కుటుంబం కోసమే పని చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేది బీఆర్ఎస్ పార్టీకి సీ టీమ్ అని అన్నారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ పైన, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. వీరు ఏనాడూ బీసీ వ్యక్తిని సీఎం చేయాలని ఆలోచించలేదని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలకు ఎప్పుడూ బీజేపీ అండగా ఉంటుందని అన్నారు. 'అటల్ బిహారీ వాజ్ పేయీ ప్రభుత్వం సమయంలో మేమే ఏపీజే అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేశాం. జీఎంసీ బాలయోగిని బీజేపీ తొలి దళిత లోక్ సభ స్పీకర్ ను చేసిందని గుర్తు చేశారు. అలాగే తొలి దళిత రాష్ట్రపతిగా కూడా రామ్ నాథ్ కోవింద్‌ను చేసిందని, అలాగే ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేసి తొలి ఆదివాసీ వ్యక్తిని దేశాధినేత చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో ఇప్పుడు బీసీ వ్యక్తి సీఎం కాబోతున్నారు. నా కుటుంబ సభ్యులారా.. అహంకారం ఉన్నవారికి ప్రజలు ఓట్లు వేయరు. బీఆర్ఎస్ నేతల్లోనూ అలాంటి అహంకారం కనిపిస్తుంది. అవినీతి ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి పంపడం ఖాయం. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అలాంటి అహంకార సీఎంకు మీ ఓటుతో జవాబు ఇచ్చారు. ఇక్కడి నేతలు మోదీని తిడుతూ ఉంటారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరు వేరు కాదు. ఒకే నాణెళినికి ఉన్న రెండు ముఖాలు. బీఆర్ఎస్ నేతలకు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో కూడా సంబంధాలు ఉన్నాయి. ఆ కేసును సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తుంటే ఆ సంస్థలను ఇక్కడి నేతలు తిడుతున్నారు. 'వేల సంఖ్యలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తెలం గాణ యువత జీవితాన్ని బీఆర్ఎస్ సర్కారు నాశనం చేస్తోంది. టీఎస్పీ ఎస్సీ పేపర్ల లీకేజీ యువకుల జీవితాలను నాశనం చేస్తోంది. అన్ని నియామక పరీక్షల్లో అవకతవకలు కామన్ అయిపోయాయన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. మరో ఐదేళ్ల పాటు ఫ్రీగా బియ్యం ఇవ్వడాన్ని పొడిగిస్తున్నాం. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ కావాల్సిందే. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని ప్రధాని మోదీ అన్నారు. రాష్ట్రంలో టెన్త్ పేపర్ లీకేజీ, టీఎస్ పీఎస్సీ నిర్వహించే పరీక్షల పేపర్లు సైతం లీకయ్యాయని, అందుకు బీఆర్ఎస్ చేతకానితనమే కారణమంటూ మండిపడ్డారు. వేల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి, నిరుద్యోగుల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం గాలి కొదిలేసిందన్నారు. అహంకారం ఉన్నవారికి ప్రజలు ఓట్లు వేయరని, కానీ బీఆర్ఎస్ నేతల్లోనూ అలాంటి అహంకారం కనిపిస్తుందన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని ఈసారి ఇంటికి పంపడం ఖాయమని, బీఆర్ఎస్ ఓటమి తథ్యమన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అలాంటి అహంకార సీఎంకు మీ ఓటుతో జవాబు ఇచ్చారు. ఇక్కడి నేతలు మోదీని తిడుతూ ఉంటారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరు వేరు కాదు. ఒకే నాణెళినికి ఉన్న రెండు ముఖాలు అని ప్రజలు గుర్తించాలన్నారు.



## ఆలోచించి ఓటు వేయాలి

పెద్దపల్లి, నవంబర్ 7 (మనంప్రతినిధి): ఎన్నికలు వస్తే ఆగమాగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయాలని,ప్రజాస్వామ్య దేశంలో ఓటు మీ ఆయుధమని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజాఆశీర్వాద సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ 50ఏళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమిలేదని, మౌళిక వసతులపైన కాంగ్రెస్ ఎప్పుడు కూడా దృష్టి పెట్టలేదని కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ హాయంలో రైతులు ఆత్మహత్యలు, చేనేతల ఆత్మహత్యలు చవిచూడాల్సిన పరిస్థితి అప్పుడు ఉందని చెప్పుకొచ్చారు. 10ఏళ్ల తెలంగాణ ప్రభుత్వ హాయంలో రైతులు రాజుగా నిలబెట్టామని, వ్యవసాయం ఇప్పుడు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచామని, ఇప్పుడు మనరాష్ట్రంలో ఏడాదికి 3కోట్ల టన్నుల వరి సాగుచేస్తున్నామన్నారు. వ్యవసాయం తెలియని రాహుల్‌గాంధీ సాగుకు ఇచ్చే రైతుబంధు, కరెంట్ సరఫరాపై మాట్లాడడంపై కేసీఆర్ వ్యంగంగా మాట్లాడారు. ధరణి తీసేస్తే భవిష్యత్తులో రాష్ట్రంలో దళారుల రాజ్యాం వస్తుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కట్టుబడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు బంధు, దళిత బంధు, 24గంటల కరెంట్, అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేసి, దేశానికి ఆదర్శంగా నలిచామని ఈసందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. ఎలాంటి మతఘర్షనలు, కర్ఫ్యూలు లేకుండా తెలంగాణ రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు.

## ఏదో ఒక రోజు సీఎం అవుతా..

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన అభివృద్ధి అంతా తన హయాంలోనే జరిగిందన్నారు. మీ ఆదరణ చూస్తుంటే చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువేనని ఆయన అన్నారు. మాయమాటలు చెప్పి 2018లో బీఆర్ఎస్ గెలిచి.. మోసం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పోలింగ్‌కు ముందు రైతుబంధు డబ్బులు అకౌంట్‌లో వేస్తారు.. మోసపోవద్దన్నారు. ఏపీలో కాంగ్రెస్‌కు నష్టం జరుగుతుంది అని తెలిసి నా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. ఉద్యోగ ఖాళీల భర్తీలో ప్రభుత్వం విఫలమైందన్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆత్మహత్యల కోసం తెలంగాణ తెచ్చుకోలేదన్నారు. ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు సరైన సమయంలో అందించడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ఉపాధి అవకాశాలు కల్పన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలు ఇస్తామన్నారు.

## ఉరుములు మెరుపులతో వర్షాలు

హైదరాబాద్, నవంబర్ 7 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాగల 24గంటల్లో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కిందిస్థాయిలో గాలులు తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రంవైపునకు వీస్తున్నాయని తెలిపింది. వీటి ప్రభావంతో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం కూడా రాష్ట్రంలో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. గడిచిన 24గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మద్దుకూరులో 84మి.మీ వర్షం కురిసింది. నాగులవంచలో 49.5, అలుబాకలో 42, కొత్తగూడలో 39, మాడుగుల పల్లిలో 33, సిరిపురంలో 28, రెడ్లవాడలో 28, నందనంలో 25, తిమ్మాపూర్లో 23, దొండపాడులో 23, పెద్దగొప్తిలో 22, రాజోలిలో 21, జూలూరుపాడులో20, సంగెంలో 19, నేలకొండపల్లిలో 19, రఘునాథపాలెంలో 18, మండ్లపల్లిలో 16, తూగ్రరిలో 16, బురాన్పల్లిలో 15 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలోని మిగిలిన మరికొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి జల్లులు పడ్డాయి.

## ధరణి కంటే మెరుగైన వ్యవస్థను తీసుకొస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మీరు 24 గంటలు కరెంటు ఇచ్చినట్టు నిరూపిస్తే మేం నామినేషన్లు వేయమని.. లేకపోతే మీరు గద్వాల చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తారా అంటూ ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి, బకాయిలు తొలగించి, కేసులు ఎత్తివేశామన్నారు. 18లక్షల పంపుసెట్లకు ఉచిత కరెంటు అందించామన్నారు. నిజంగా కేసీఆర్ కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఉంటే.. తెలంగాణలో పంపుసెట్లు 18 లక్షల నుంచి 25 లక్షలకు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. రేవంత్ మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే సరిత తిరుపతయ్యకు టికెట్ ఇచ్చాం. కాంగ్రెస్ గెలిస్తేనే బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ వస్తుంది.. ఆరు గ్యారంటీలను ఆమలు చేసి తీరుతుంది.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ మహిళకు చేయూతను అందిస్తాం. కేసీఆర్ ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్ అని ప్రజలు అంటున్నారు. అందుకే ధరణి, 24గంటల కరెంటు విషయంలో కాంగ్రెస్‌పై అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ధరణి కంటే మెరుగైన సాంకేతికత తీసుకొచ్చి రైతుల భూములను కాపాడుతాం. రైతులకు, కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12వేలు అందిస్తా. 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు ప్రతీ ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం. ఎవరూ బిల్లులు కట్టకండి.. వచ్చే నెల కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తుంది. అని రేవంత్ పేర్కొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లో ఓటింగ్ ఇవిఎంలే భద్రపర్చాలి !

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలకుడు(పోలీస్) దీపక్ మిశ్రా సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల విధులతో సంబంధంలేని వ్యక్తులు వృథా కాలక్షేపం చేస్తూ తచ్చాడడాన్ని అనుమతించకూడదని ఆయన స్పష్టం చేశారు. నోటిఫై చేసిన పోస్టల్ ఓటర్ల తుదిజాబితా ముద్రణ ప్రతిని తప్పనిసరిగా అభ్యర్థులకు, రాజకీయపార్టీలకు ఇచ్చి, వారి నుండి పొందిన రశీదును భద్రపరచుకోవాలనీ, దీనివల్ల కొన్ని వివాదాలను, దురభిప్రాయాలను సులభంగా తప్పించవచ్చని ఆయన సలహా ఇచ్చారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు తేలికగా స్పందించడం సరికాదని, అతిగా స్పందించే విషయంలో అది శిక్షార్హమే అయినా కొన్ని మినహాయింపులతో క్షమించవచ్చంటూ చమత్కారంగానే చెప్పినా, గట్టి హెచ్చరిక ధోరణిలో ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల వ్యయాల నిర్వహణను నిర్దిష్టంగా ఎలా నిర్వహించాల్సిందీ గుర్తు చేసిన కేంద్ర (వ్యయ)ప్రత్యేక పరిశీలకుడు ఆర్. బాలకృష్ణన్, షాడో రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.

## బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థిగా పద్మా దేవేందర్‌రెడ్డి నామినేషన్




పాపన్నపేట, నవంబర్ 07, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మాధవరెడ్డిగారి పద్మా దేవేందర్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌కు అందించారు. అంతకుముందు పద్మారెడ్డి స్వగ్రామం కోనాపూర్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకున్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాగా 2001 నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్న పద్మ దేవేందర్‌రెడ్డి మొట్టమొదటి సారిగా రామాయంపేట జెడ్పిటిసిగా బరిలో నిలిచి గెలుపొందారు. 2018, 2019లలో ఓటమి పాలయ్యారు. ఆమె వెంట ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, పార్టీ ఎన్నికల ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ ఛైర్మన్ చంద్రపాల్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న నామినేషన్‌ల ప్రక్రియ

- దుబ్బాక స్థానానికి నేటి వరకు పది నామినేషన్‌ల దాఖలు

దుబ్బాక టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్) : రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా దుబ్బాక నియోజకవర్గ స్థానానికి బరిలో నిలిచేందుకు ఆయా పార్టీలతోపాటు పలువురు స్వతంత్రులు నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. కాగా మంగళవారం రోజున నాలుగు నామినేషన్‌లు దాఖలైనట్లు దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ జనతా పార్టీ తరుపున మాధవనేని రఘునందన్‌రావు, బహుజన సమాజ్‌వాది పార్టీ తరుపున సలకం మల్లయ్య, యుగతులసి పార్టీ తరుపున ఆది వేణుగోపాల్, ప్రజా ఏక్తా పార్టీ తరుపున దుత్పల నరేష్‌లు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు. కాగా నేటి వరకు పూర్తిగా పది నామినేషన్‌లు దాఖలైనట్లు ఆమె తెలిపారు.

## నిధుల అవకతవకలపై లోకాయుక్త సీరియస్

- సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు నోటీసులు
- కిష్టంపేట గ్రామ కార్యదర్శి నుండి రూ. 87,504 రికవరీ




సిద్దిపేట అర్బన్, నవంబర్ 07, (మనం న్యూస్): సిద్దిపేట జిల్లా పరిధిలోని కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామ పంచాయతీలో నిధుల గోల్‌మాల్‌పై లోకాయుక్త ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సిసిఆర్ సంస్థ జిల్లా బాధ్యులు గుండ్ల శివచంద్రం రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ సాజిద్ తెలిపారు. మంగళవారం రోజున సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోవారు మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్స్ రైట్స్ సంస్థ సభ్యులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గత సంవత్సరం ఆర్‌టిఐ చట్టం ద్వారా గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ నిర్వహించడం జరిగిందని, నిధుల అవకతవకలపై జిల్లా పంచాయతీ అధికారి, లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయమై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని జిల్లా పంచాయతీ అధికారికి లోకాయుక్త నోటిసులు జారీ చేయడంతో ఎంక్వైరీ ప్రారంభించారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ సెక్రటరీ వద్ద ఉన్న 87, 504 వేలు రికవరీ చేసినట్లు జిల్లా అధికారి లోకాయుక్తకు తెలిపారన్నారు. 46,17,121 రూపాయల నిధుల వినియోగంపై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా అధికారి లోకాయుక్తకు తెలిపారన్నారు. స్పందించని యెడల వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సభ్యులు రాజు, ఇలియసుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు బిఆర్ఎస్

- డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి



కొండపాక, నవంబర్ 07, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి మారుపేరు, కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ ప్రభుత్వం అని డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దేవి రవిందర్ అన్నారు. మంగళవారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరాయన్నారు. మరోసారి సీఎంగా కేసీఆర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, మాజీ ఎంపిపి అనంతుల పద్మ నరేందర్, స్థానిక సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, ఎంపిటిసిలు గురజాడ బాలాజీ, నాయకులు గోనె శ్రీనివాస్, పిల్లి నాగరాజు, ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక పులి రఘునందన్‌రావు

- రాష్ట్రంలో బీజేపీ గెలుపు దుబ్బాక నుండే మొదలు
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి డా. సంబిత్ పాత్రా
- దుబ్బాక ప్రజల ఆశీస్సులతో మరోసారి బీజేపీదే గెలుపు
- నామినేషన్ దాఖలు చేసిన దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు





దుబ్బాక/దుబ్బాక టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్): ప్రజల పక్షాన నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ దుబ్బాకకు రావాల్సిన నిధులు ప్రభుత్వం మెడలు వంచి తెప్పిస్తూ అభివృద్ధి చేస్తూ రఘునందన్‌రావు దుబ్బాక నియోజకవర్గ పులిగా మారారని, ఈ పులి ముందు ఎవరైనా పిల్లులే అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి డా. సంబిత్ పాత్రా పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భం



గా దుబ్బాక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్‌రావు మంగళవారం రోజున మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి డా. సంబిత్ పాత్రాలతో కలిసి దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్‌కు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా డా. సంబిత్ పాత్రా మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో దుబ్బాకలో బీజేపి గెలుపుతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపికి బలం పెరిగిందని, తదనంతరం జరిగిన జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో నాలుగు సీట్లు ఉన్న బీజేపి ఏకంగా 48 సీట్లు సాధించడానికి పునాది దుబ్బాకే అన్నారు. ఇప్పుడు 2023లో సైతం రాష్ట్ర వ్యాప్తంగా బీజేపి గెలుపునకు దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి గెలుపే నాంది కానుందని, దుబ్బాక పులి రఘునందన్‌రావు గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. తాను హైదరాబాద్ నుండి వస్తుండగా దుబ్బాక నియోజకవర్గంలోకి అడుగుపెట్టినప్పటి నుండి నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం సైతం ప్రజలు, మహిళలు రఘునందన్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించడంతోనే ఆయన గెలుపు ఖాయమైందన్నారు. అనంతరం బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు మాట్లాడుతూ 2020 నవంబర్ ఉప ఎన్నికల్లో వచ్చిన ఫలితాల ద్వారా తనకు ఇచ్చిన కాస్త సమయంలోనే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రజల ఆశీస్సులే తనను మరోసారి గెలిపిస్తాయన్నారు. అధికారంలోకి రాకముందు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న కేసీఆర్ నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను విస్మరించారన్నారు. కానీ దళితుల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి స్వయంగా ప్రధాని మోదీయే ఈ నెలలో రెండుసార్లు రాష్ట్రంలో పర్యటించి వారికి శుభవార్తను ప్రకటించనున్నారని, దీంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న ఆందోళనకు తెరపడనుందన్నారు. అదేవిధంగా దుబ్బాక నియోజకవర్గంలో బీజేపి నాయకులు, కార్యకర్తల కృషి పట్టుదలతోపాటు ప్రజల ఆశీస్సులతో తాను మరోసారి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి పూర్తిస్థాయిలో అవకాశమిస్తే దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నామినేషన్‌కు ముందుగా తమ స్వగ్రామం బొప్పాపూర్‌లో బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించిన అనంతరం దుబ్బాక మారెమ్మతల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్‌కు బయల్దేరారు.

# జనగామ సమగ్రాభివృద్ధే ధ్యేయం

- ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తా
- నామినేషన్ వేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు
- జనసంద్రమైన జనగామ




కొమురవెల్లి, నవంబర్ 07, (మనం న్యూస్): జనగామ సమగ్రాభివృద్ధికి పని చేస్తానని, నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేళ్లు సేవకుడిగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ బిఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం జనగామ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. మహిళలు మంగళహారతులతో, బోనాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు యువత భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా అభిమానులు నృత్యాలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జనగామ బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానన్నారు. నియోజకవర్గ పెద్దలు పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య, బోడకుంటి వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు, సిద్ధిరాముల, పోకల జమున, టౌన్ అధ్యక్షులు సురేష్ నాయకత్వంలో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశానని పేర్కొన్నారు. జనగామ సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా బిఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకోవాలని కోరారు. జనగామ నియోజకవర్గం ఇప్పటి వరకు చాలా అభివృద్ధి చెందిందని, ఇంకా అభివృద్ధి కావాలని, సీఎం కేకేసీఆర్ సహకారం, నియోజకవర్గ పెద్దల సలహాలు, సూచనలతో అభివృద్ధిని వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ప్రజల సంపూర్ణ సహకారంతో జనగామ ఎమ్మెల్యేగా తప్పకుండా గెలుపొందుతానన్న విశ్వాసం తనకుందన్నారు. నియోజకవర్గ పెద్దల సహకారంతో ఎన్నికల రణరంగంలో దిగుతానని, ఇప్పటి వరకు ప్రజాప్రతినిధులుగా ఉన్న వారి సలహాలు, సూచనలు పాటిస్తూ జనగామపై బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తానని స్పష్టం చేశారు. ప్రత్యేక ప్రణాళికతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జనగామకు చెందిన ప్రజాప్రతినిధుల సహకారంతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పని చేస్తానని తెలిపారు.

# జిల్లా సారథికే టికెట్టు

- ఉత్కంఠకు తెర... దూదికే అవకాశం
- స్థానిక నేతల్లో ఆనందం



సిద్దిపేట, నవంబర్ 07, (మనం న్యూస్ ప్రతినిధి): నామినేషన్‌ల పర్వం మరికొద్ది గంటల్లో ముగుస్తున్న వేళ ఎట్టకేలకు భారతీయ జనతా పార్టీ నాలుగో విడత లిస్టులో ఉత్కంఠకు తెర దించింది. మొదటి మూడు విడతల్లో సిద్దిపేట అభ్యర్థి పేరు ఉంటుందని ఆశించిన కార్యకర్తల ఆశలను వమ్ము చేస్తూ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఒకదశలో కార్యకర్తల్లో నైరాశ్యం పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జనసేనతో స్నేహపూరిత ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో సిద్దిపేట టిక్కెట్‌ను జనసేనకే కేటాయిస్తారన్న ఊహాగానాలూ వెలువెత్తాయి. గత రెండు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీయే తన ఊపిరిగా పని చేస్తున్న యువకుడు దూది శ్రీకాంత్‌రెడ్డికి టికెట్ వస్తుందని మొదట ఆశించినప్పటికీ మూడు విడుదల జాబితాల్లోనూ సిద్దిపేట పేరు లేకపోవడంతో అసలు శ్రీకాంత్‌రెడ్డికి టికెట్ వస్తుందా లేదా అన్న అయోమయం నెలకొంది. ఏబివిపి, భారతీయ జనతా యువమోర్చ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రస్తుతం జిల్లా సారథిగా కొనసాగుతున్న నాలుగు పదుల యువకుడు దూది శ్రీకాంత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని స్థానిక నేతల నుండి ఎంత ఒత్తిడి ఎదురైనా అధిష్టానం టిక్కెట్ పేరును ప్రకటించడంలో నాన్చుతూ వచ్చింది. ఈ క్రమంలో కొంతమంది గత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సైతం పార్టీని వీడారు. సిద్దిపేట టిక్కెట్టుపై రాష్ట్ర స్థాయిలో జరిగిన అంతర్మథనంలో హరీష్‌రావును ఢీకొట్టే సరైన అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డే అని గ్రహించి నాలుగో విడత లిస్టులో పేరును ఖరారు చేసింది. నియోజకవర్గ సమస్యలపై పూర్తి పట్టు ఉన్న శ్రీకాంత్‌రెడ్డి న్యాయవాద వృత్తినీ పూర్తి చేశాడు. గతంలో కౌన్సిలర్‌గా పని చేసి ఫ్లోర్ లీడర్‌గా పని చేసిన అనుభవమూ ఉంది. చిన్నప్పటి నుండి సిద్దిపేటలోనే విద్యాభ్యాసాన్ని కొనసాగించిన శ్రీకాంత్‌రెడ్డికి బంధుమిత్రుల గణము, సంఖ్య ఎక్కువే. గత ఎన్నికల్లోనే టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపడ్డ శ్రీకాంత్‌రెడ్డి ఎట్టకేలకు అధిష్టానం ఆశీస్సులు పొంది టిక్కెట్ పొందగలిగాడు. సిద్దిపేటలో తిరుగులేని శక్తిగా వెలుగొందుతున్న హరీష్‌రావును ఏ విధంగా ఎదుర్కొంటాడన్నదే వేచి చూడాల్సిన అంశం.

**-స్థానిక నేతల సంబరాలు**

కరుడుగట్టిన కాషాయవాదిగా పేరున్న శ్రీకాంత్‌రెడ్డి గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలతోపాటు హిందూ ధార్మిక కార్యకలాపాల్లో ముఖ్యపాత్ర పోషిస్తూ వచ్చాడు. ఏ కార్యక్రమం జరిగినా శ్రీకాంత్‌రెడ్డి లేని కార్యక్రమం జరిగింది లేదంటే అతిశయోక్తి కాదు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించడంలో కానీ, దత్తాత్రేయ వారసత్వాన్ని కొనసాగిస్తూ అలాయ్‌బలయ్ నిర్వహించడంలో కానీ, ఇటీవల వీర హనుమాన్ జయంతి శోభాయాత్రను నిర్వహించడంలో గానీ శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక గుర్తింపును పొందారు. ఏదేమైనా కరుడుగట్టిన కాషాయ వాది హిందుత్వ వాదిగా పేరొందిన శ్రీకాంత్‌రెడ్డికి టికెట్ రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# బిసి ఆత్మగౌరవ సభకు తరలిన బీజేపి శ్రేణులు




సిద్దిపేట అర్బన్, నవంబర్ 07, (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్న బిసి ఆత్మగౌరవ సభలో హాజరయ్యేందుకు బీజేపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీగా బీజేపి శ్రేణులు తరలి వెళ్లారు. సభకు 12 బస్సులు జిల్లా కేంద్రం నుండి బయల్దేరగా శ్రీకాంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. బీజేపి బిసి సీఎం ప్రకటన చేయడంతో బిసి ప్రజల కలలు సాకారం కాబోతున్నాయన్న నినాదంతో సభకు వేలాది మంది తరలి వస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డితోపాటు ఇదే సభలో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ సైతం పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కుమార స్వామి, పర్శరాములు, గోనె మార్కండేయులు, అంబటిపల్లి శ్రీనివాస్, యాదన్‌రావు, దాబా నరేష్, భోగి శ్రీనివాస్, కృష్ణ, వెంకట్, బీజేపి శ్రేణులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తొగుట సర్పంచ్ కొండల్‌రెడ్డి

- సాదరంగా ఆహ్వానించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, నవంబర్ 07, (మనం న్యూస్): మండల కేంద్రమైన తొగుట గ్రామ సర్పంచ్ పాగల కొండల్‌రెడ్డి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, దశమంత్‌రెడ్డి, పబ్బతి దయాకర్‌రెడ్డి, ముచ్చర్ల మల్లేశం, గోవర్ధనగిరి, బిఆర్ఎస్ వార్డు సభ్యులు ఉప్పరి లింగం, ఎల్లారెడ్డిపేట యూత్ సభ్యులు మన్నె లక్ష్మణ్, నర్మేట ప్రశాంత్, నాంపల్లి శేఖర్, అల్లమెల్లి నాగరాజు, కొత్త హరీష్ తదితరులు కాంగ్రెస్‌లో చేరగా వారికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట సర్పంచ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తొగుట మండలంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద మొత్తంలో ఆధ్యిత రావడానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో దుబ్బాకలో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి తిరిగి పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లత నరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపిపి గంట రేణుక రవిందర్, ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ బుర్ర నర్సింలు గౌడ్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్‌రెడ్డి, తొగుట మాజీ సర్పంచ్ కొంగరి నర్సింలు, జిల్లా నాయకులు ఎన్నం భూపాల్‌రెడ్డి, బూస నిరంజన్‌రెడ్డి, ఫిషర్‌మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షులు సిద్ధి శ్రీనాకర్‌రెడ్డి, ముచ్చర్ల కనకయ్య, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకే మా ఓటు

- మున్నూరుకాపు సంఘం ఏకగ్రీవ తీర్మానం



సిద్దిపేట అర్బన్, నవంబర్ 07, (మనం న్యూస్): అభివృద్ధికి మారుపేరు, కార్యసాధకుడు, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావుకే తమ ఓటు అంటూ సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాన కాపీని మంగళవారం స్థానిక సర్పంచ్ రవిందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులమై తమ ఓటును మరో పార్టీకి వేయకుండా బిఆర్ఎస్ పార్టీకే వేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో హరీష్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి రూపాయలు 25 వేల విరాళం

నర్మెట్ట, నవంబర్ 07, (మనం న్యూస్): మండలంలోని వెల్దండలో గ్రామ ప్రజలు దాతల సహకారాలతో దుర్గమ్మ గుడి నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో మండలంలోని ఇప్పలగడ్డ సర్పంచి నీరటి రాణి సుధాకర్ మంగళవారం నిర్మాణ కమిటీ సభ్యులకు తమ వంతుగా 25,000 అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తోడ్పడుతున్న భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ వంగ భూపాల్ రెడ్డి, కోశాధికారి జాజాల వెంకటరత్నం, కొంపెల్లి భాస్కర్, కళ్యాణ మల్లేశం, పుట్ట నరసింహులు, కొన్న సంపత్, దామెర నరసింహులు, కల్వకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

- కంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 7, మనం న్యూస్ : ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అభివద్ధి అంటే ఏంటో చూపిస్తామని 59 వ డివిజన్ ప్రజా దీవన యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజాదీవన యాత్రలో







భాగంగా మంగళవారం హన్మకొండ 59 వ డివిజన్‌లో అల్లిపుర మెయిన్ రోడ్, ఎక్సైజ్ కాలని రోడ్ నంబర్-9, భవాని నగర్, ఇందిరా నగర్, స్నేహ నగర్ టెంపుల్ రోడ్ నంబర్.12, వికాస్ నగర్, భవాని నగర్ సర్కిల్, శ్రీనివాస్ కాలని, సుమంగళి ఫంక్షన్ హాల్ మీదుగా సాగి తిరుమల బార్ జంక్షన్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటు వరంగల్ పశ్చిమలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికరారంలోకి వస్తుంది.ఏ అకాంక్షలతోనైతే సోనియా గాంధీ తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిందో ఏ ఆకాంక్షలు నెరవేరక పోవడంతో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గద్దెదిన్పుతారని అన్నారు. ప్రభుత్వం అకారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ అభివద్ధి అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. వరంగల్ పశ్చిమ ప్రజలు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పాలనతో విసుగు చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పి రవి కిరణ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్లు తోట ఏ. నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి, మహమ్మద్ మజ్హర్, జిల్లా మహిళా చైర్మన్ బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ



పాలకుర్తి / పెద్ద వంగర, నవంబర్ 7, మనం న్యూస్ : పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మంగళవారం పెద్దవంగర మండలం నాయకులు తెలిపారు. పెద్ద వంగర మండలం కేంద్రంలోని రెడ్డి సమూహ మిత్ర బందం అధ్యక్షులు సంకేపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 100 మంది రెడ్డి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నుండి నియోజకవర్గం ఇంఛార్జి ఝాన్సీ-యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటిపి రెప్పలా కాపాడుకుంటానని, నియోజకవర్గ అభివద్ధి కి కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి జగన్నాథం



చిల్పూర్, నవంబర్ 7, మనం న్యూస్: చిల్పూర్ మండల గౌడ సంఘం అధ్యక్షునిగా మండలంలోని చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి జగన్నాథం ఎన్నికయ్యారు. చిల్పూర్ మండలం గౌడ సంఘం అధ్యక్షుడిగా తాళ్లపల్లి జగన్నాథం ఎ న్నికైనట్లు తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సంద ర్భంగా జగన్నాథం మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గౌడ సంఘం మండల అధ్యక్షుడు ఎన్నిక చేసినందుకు జిల్లా, రాష్ట్ర సంఘం నాయకులకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. గౌడ సం ఘాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు పటిష్ట పరచడా నికి తన వంతు కషి చేస్తానని ఆయన అన్నారు. అంతేకాక గౌడ సంఘం ఆశయాలు, లక్ష్యాలు, సంక్షేమ, అభివద్ధి కార్యక్ర మాలకు కషి చేస్తానని, గౌడ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు చేరవేస్తానని ఆయన అన్నారు. గౌడ సంఘం మండల అధ్యక్షు డు అయిన తాళ్లపల్లి జగన్నాథంకు మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘం నాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



చిల్పూర్, నవంబర్ 7, మనం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఘన్పూర్ స్టేషన్ ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆమంచ మధుసూదన్ మాట్లాడుతూ జఫర్గడ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన లయన్ తోట రవీందర్ జన్మదినం సందర్భంగా బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ సభ్యుడు లయన్ తోట రవీందర్ అమెరికాలో స్థిరపడ్డప్పటికీ ఆయన పుట్టినరోజు సందర్భంగా ఘన్‌పూర్ లో అన్నదానం చేయడం సంతోషకరంగా ఉందని ఆయన అన్నారు. దాదాపు 200 మందికి అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి ఆమంచ నిర్మల మధుసూదన్, సభ్యులు డాక్టర్ కరుణాకర్ రెడ్డి, మాదారపు ధనుంజయ, గుండేటి సంపత్ కుమార్, పుత్కనూరి వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ కొట్టి చరిత్ర సష్టించబోతున్నాం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- గొర్రెకుంట గ్రామంలో జన ప్రభంజనం
- ప్రచారానికి వచ్చిన చల్లాకి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



వరంగల్ టౌన్, నవంబర్ 7, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించి పరకాల చరిత్రను తిరగరాయబోతున్నామని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఒక ప్రణాళికతో అభివద్ధి పథం లో ముందుకు తీసుకెళ్తున్నారు. చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు చేరవేస్తున్నారు. అలాంటిది నేడు రాష్ట్రంలో దొంగల హడావిడి ఎక్కువైంది. వారికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. 60 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నికలు రాగానే ఆరు గ్యారిటీలు అని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మళ్లీ మోసం చేయాలని వస్తున్నారు. ప్రజల గమనించాలి పదేండ్ల ముందు మన జీవన విధానం నేడు మన జీవన విధానం ఎలా ఉందో 60 ఎండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేయలేని పనులు పదేండ్లలో కేసీఆర్ చేసి చూపెట్టారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచింది అంటే దాని వెనకాల కేసీఆర్ కషి ఎంతో ఉంది. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేశాం మళ్లీ కేసీఆర్ భరోసాలో ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము కేసీఆర్ కి ఉందన్నారు.

మీకోసం, మీ సంక్షేమం కోసం, యువత బంగారు భవి ష్యత్ కోసం అహర్నిశలు కషి చే స్తూ మీకు ఎల్లవేళలా అండగా ఉండే బి ఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాల ని, మూ డోసారి కేసీఆర్‌ని ముఖ్యమం త్రిని చేయాల్సిన అవసరం ఎంతో ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్ర జాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కా ర్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ, కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేసిన ఇందిర





స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 7, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం శివాజీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మీటింగ్ కు ముఖ్యఅతిథిలుగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఉత్తమ్ రావు దాల్వి, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జి కైలాస్ నేత కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ నిజంగా చాలా ఆనందంగా ఉంది నా కుటుంబ సభ్యులు లాగా నన్ను భావించి నా నామినేషన్ దాఖలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నా హదయపూర్వక ధన్యవాదాలు, రానున్న రోజులలో కూడా ఇలాగే నన్ను ఆదరించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలలో దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు మళ్ళీ ఇప్పుడు ఈ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మళ్లీ దీవించండి అభివద్ధి చేస్తానని మాయమాటలు చెబుతున్నాడు గడిచిన 30 ఏళ్లలో ఏ పార్టీ అధికారంలో ఉన్న తను కూడా ఆ పార్టీలో ఉన్నాడు అప్పుడు గుర్తు రానటువంటి అభివద్ధి ఇప్పుడు ఎలా చేస్తాడు చెప్పాల్సిన అవసరం ఉంది మీరు అభివద్ధి చేసిన అంశాలు ఏమీ లేవు మూడు నెలల క్రితం మీరు కూడా స్టేషన్ ఘనపూర్‌లో ఎలాంటి అభివద్ధి జరగలేదని పత్రిక ముఖంగా చెప్పిన విషయం నిజం కాదా దీనిపై మీరు ఎక్కడైనా చర్చా వేదికపై మాట్లాడేందుకు మేము సిద్ధంగా ఉన్నాము ఆనాడు విద్యాశాఖ మంత్రిగా ఉండి కూడా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గానికి ఒక డిగ్రీ కాలేజ్ తీసుకురాలేని మీరు ఈనాడు అభివద్ధి చేస్తాననడం చాలా విచిత్రంగా ఉంది, రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తామని, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అభివద్ధి కావాలో అలాంటి అభివద్ధి చేసి చూపెడతానని ఈ సభ ముఖంగా మీకు మాట ఇస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కొండేటి శ్రీధర్‌ను గెలిపించాలంటూ బీజేపీ సభ్యులు జోరుగా చేస్తున్న ప్రచారం



వర్ధన్నపేట, నవంబర్ 7, మనం న్యూస్ : వర్ధన్నపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ ను గెలిపించాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం కడారి గూడెం గ్రామం బూత్ నెంబర్ 224 లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్ కూతురు కొండేటి శిరీష ముఖ్యఅతిథిగా పాల్గొని ఓటర్లను కమలం గుర్తుకు ఓటు వేసి స్థానికుడు వర్ధన్నపేట ముద్దుబిడ్డ మధు స్వభావి అందరి కష్టాలను తీర్చే మనిషి శ్రీధర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు గార్లపాటి మంజులా రెడ్డి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు జడ సతీష్, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పింగిలి రాజేందర్ రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షులు చెంగల సురేష్, భూత్ అధ్యక్షులు బండారి ప్రశాంత్, చిర్రా రాకేష్ గౌడ్, మండల కార్యవర్గ సభ్యులు రాజేందర్ రెడ్డి, ఇటికాల ప్రశాంత్, గజ్జల దేవేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం

- జిల్లా మెడికల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్ అధికారి పద్మశ్రీ

పర్వతగిరి, నవంబర్ 7, మనం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే న్యూట్రిషన్ కిటలో సరుకులు మాయమవుతున్నాయని బాధిత మహిళలు ఆందోళన చేపట్టి ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు. ఈ విషయమై 'ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూట్రిషన్ కిట్ల సరుకులు మాయం' అనే శీర్షికతో నవంబర్ 7 న మనం జాతీయ తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వరంగల్ జిల్లా మెడికల్ హెల్త్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్ అధికారి పద్మశ్రీ మంగళవారం సందర్శించారు. న్యూట్రిషన్ కిటలో సరుకులు మాయమైన సంఘటనలో విచారణ నిర్వహించారు. సంఘటనకు బాధ్యులైన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారికి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పాలకుర్తిలో దయాకర్ రావు గెలుపు కోసం బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



పాలకుర్తి, నవంబరు 7, మనం న్యూస్ : రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం 53 వ బూత్ ఇంచార్జి జెడ్పిటిసి పుసకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివద్ధి చేసిన మంత్రి దయాకర్ రావును భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53, బూత్ నాయకులు కమ్మగాని రమేష్, కాటబత్తిని రమేష్, సలేంద్ర సోమన్న, పన్నీరు సారంగపాని, కమ్మగాని సుధాకర్, ఏనుగుతల అశోక్, ఎండి యాకుబ్, సలేంద్ర శేఖర్, బొమ్మశెట్టి కుమార్, శేరు వెంకన్న, ఎండి రాజ్ మహ్మద్, వంగ అశోక్, చిలువేరు సోమయ్య, ఎండి తాహిర్, ఎండి రహీమ్, గాదే నర్సిరెడ్డి, బొమ్మశేట్టి సుధాకర్, బొమ్మశెట్టి సోమనర్సయ్య పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



వాజేడు, నవంబర్ 7, మనం న్యూస్: వాజేడు మండల పరిధిలో గల చంద్రుపట్ల గ్రామంలో గట్టి నవీన్ 19 పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం గ్రామస్తుల ద్వారా వెల్లడైంది. గట్టి నవీన్ దగ్గర బంధువుల సమాచారం మేరకు గట్టి లలిత, స్వామి దంపతులకు ఏకైక పుత్రుడు, తనకు రెండు లక్షల 50 వేల రూపాయల ద్విచక్ర వాహనం కొనివ్వమని తల్లిదండ్రులు అడగగా తల్లిదండ్రులు నిరాకరించడంతో మనస్థాపన గురై గత తొమ్మిది రోజుల క్రితం పురుగుమందు తాగడంతో గమనించిన తల్లిదండ్రులు హన్మకొండలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్చి వైద్యం చేయిస్తుండగా సోమవారం మతి చెందాడు. అక్కడినుండి మతదేహాన్ని చందపట్ల గ్రామానికి తరలించి మంగళవారం దహన సంస్కారాలు నిర్వహించారు. గట్టి లలిత, స్వామి దంపతులకు ఒక్కడే కొడుకు కావడంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అమలుకున్నాయి

## మరోసారి మోసపోవద్దు

- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి...
- జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డి



నర్మెట్ట, నవంబర్ 7, మనం న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మాయమాటలు మరోసారి నమ్మవద్దని అభివద్ధి అంటూ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్తోనే అభివద్ధి సాధ్యమని కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మండలంలోని హనుమంతపూర్ ఇప్పలగడ్డలలో పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన బిఆర్ఎస్ పాలనపై ధ్వజమెత్తారు. కెసిఆర్ మాటలన్నీ నీళ్ల మూటలేనని దళిత ముఖ్యమంత్రి, దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీసీ బందు, ఉద్యోగ ఉపాధి, నిరుద్యోగ భతి, పంట నష్టపరిహారం, రుణమాఫీ అన్ని తుంగలో తొక్కి కొత్త హామీలను నెత్తిన ఎత్తుకున్నారని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని యువతను రోడ్డున పడేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీల పథకాలను అమలు చేయడంతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలను సైతం అమలు చేస్తారని తెలిపారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి మోసపోకుండా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని గతంలో నరమట మండలమే తనకు రాజకీయ భిక్ష రుణాన్ని తీర్చుకునే అవకాశం మండల ప్రజలు తనకుఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వంగాల గోవర్ధన్ ఆర్ అంజయ్య పొలాల లక్ష్మయ్య ల ఆధ్వర్యంలో సుమారు వందకు పైగా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు యాట క్రాంతి కుమార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్ల నారాయణరెడ్డి



కాటారం, నవంబర్ 7, మనం న్యూస్ : మంథని నియోజకవర్గం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్ల నారాయణరెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. పత్రాలను మంథనిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ మరో మారు మోసం చేసేందుకు వస్తున్నారని ప్రజలు ఆలోచించి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బిఎస్పీ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని మంథని నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి దిశలో ముందుంచేందుకు కషి చేస్తానని పేర్కొన్నారు.

## ఓటర్‌లను పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చే బాధ్యత కార్యకర్తలదే

- పటోళ్ల కార్తీక్ రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 07, (మనం న్యూస్) : ఓటర్ లను పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చే బాధ్యత కార్యకర్తలదే అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్కేపురం డివిజన్ బూత్ ఇంచార్జిలతో ఆత్మీయ సమావేశనికి కార్తీక్ రెడ్డి హాజరు అయ్యారు. ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ప్రతి ఓటరుకు ప్రభుత్వ పథకాల గురుంచి వివరించాలని, ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్ట పడి మహేశ్వరం నియోజకవర్గం బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, రామ్ నరసింహ గౌడ్ ,గొడుగు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, మారం సుజాత రెడ్డి, మాధవి, లత శ్రీ, జాహరా తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఇచ్చిన హామీని ఏది నెరవేర్చలేదు

- కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ఆర్



ఎల్బీనగర్, నవంబర్ 07, (మనం న్యూస్): కెసిఆర్ ఇచ్చిన హామీని ఏది నెరవేర్చలేదు అని మహేశ్వరం నియోజకవర్గము కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లోని ఎన్టీఆర్ నగర్‌లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ కెసిఆర్ రెండు పర్యాయాలు గా ప్రజలని మోసం చేశాడని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. దళితులకు ఇస్తా అన్న మూడు ఏకరాలు, ఇల్లులులేని నిరు పేదలకు డబల్ బెడ్ రూం అని, యువతకు ఉద్యోగాలు, ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి మూడు వేల కలిపిస్తా అని, ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్త అని మాయమాటలు చెప్పి ఏ హామీ నెరవేర్చలేదు అని అన్నారు. నేను కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నందు వల్లనే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కుట్ర చేసి నా మీద ఇన్కమ్ ట్యాక్స్ దాడులు చేయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పిట్ట హరినాథ్ రెడ్డి, పున్న గణేష్, చిక్కుళ్ళ శివ ప్రసాద్, మేర్పెట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, మధుసూదన్ రావు, ధనరాజ్ గౌడ్, మహేందర్, శ్రీశైలం, కల్యాణ్ యాదవ్, శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, మణికంఠ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో రోజు రెండు నామినేషన్లు

- స్వతంత్ర అభ్యర్థుల నుంచి స్వీకరణ
- ప్రకటించిన ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు




వికారాబాద్, నవంబర్ 07, (మనం ప్రతినిధి): తాండూరు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం ఐదో రోజు రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి, తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ రెండు స్వతంత్ర అభ్యర్థుల నుంచి నమోదయ్యాయని వెల్లడించారు. ఇందులో జై సింగ్, రాథోడ్ ఆనంద్ నాయక్‌లు అనే ఇద్దరు నామినేష్లు వేసినట్లు వెల్లడించారు. ఈనెల 3 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో ఇప్పటి వరకు 8 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నుంచి మనోహర్ రెడ్డి, బీఎస్పీ నుంచి బోయిని చంద్రశేఖర్, డీఎస్పీ నుంచి గౌరి శ్రీశైలం, స్వతంత్రులుగా మహమ్మద్ రిజ్వాన్, శ్రీ గోపాల్, బీ. రాములు ఇదివరకే వేయగా మంగళవారం జైసింగ్, రాథోడ్ ఆనంద్‌లు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

## కారు దిగి హస్తం గూటికి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాద్ కుమార్

కోటపల్లి, నవంబర్ 07, (మనం న్యూస్): కోటపల్లి మండల పరిధిలోని మల్‌శెట్టిపల్లి తండా కు చెందిన 18 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాద్ కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసాద్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కార్యకర్తల సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాటు నందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజాదరణ.. కాంగ్రెస్‌కు తగ్గుతున్న ప్రజాదరణ

- 400కే గ్యాస్ సిలిండర్..- రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ
- రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల జీవిత బీమా వర్తింపు
- పెన్షన్లు 5016, దివ్యాంగులకు 6000
- ఇంటింటి ప్రచారంలో వివరిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు





వికారాబాద్, నవంబర్ 07, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపే లక్ష్యంగా మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు గతంలో చేసిన సంక్షేమ పథకాలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తున్నారు. మంగళవారం నాడు అల్లిపూర్, కొండాపూర్ కలాన్, రుద్రారం, కుమ్మరి పల్లి, నాగారం, రాజాపూర్, మోమిన్ కుర్దు, నర్సాపూర్, కుక్కింద, మోమిన్‌కలాన్, అంతారం, రాంపూర్ తాండ, వివిధ గ్రామాలలో పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు.ఎన్నికల అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించారు. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని ప్రతి మహిళకు ప్రతి నెల 3000 రూపాయలు జీవన భృతి అందిస్తుందని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు జీవిత బీమా చెల్లిస్తుందని ప్రతి నెల ప్రతి ఒక్కరికి 5016. దివ్యాంగులకు 6000 రూపాయలు ఇవ్వనున్నట్లు. రైతులకు ప్రతి ఏటా 16 వేల రూపాయలు రైతుబంధు అందిస్తుందని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తుందని గతంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, అన్ని పథకాలు కొనసాగుతాయని కాంగ్రెస్ పార్టీ ఆరు తప్ప మిగిలిన పథకాలను నిలిపివేస్తుందని కాంగ్రెస్ పార్టీ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాలను అమలు చేయదని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 24 గంటల కరెంటు ఉండదని కేవలం మూడు గంటలు కూడా కరెంటు ఇవ్వదని తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజలలో కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఎన్నికల అనంతరం తప్పకుండా అమలు చేస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసించడం లేదని చెప్పవచ్చు గ్రామాలలో ఎక్కడ చూసినా కెసిఆర్ ముచ్చట్లే వినపడుతున్నాయి. పట్టణాలకు పట్టుకొమ్మలు గ్రామాలే అన్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాలలో ప్రచారం నిర్వహించడంతో బిఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకు ప్రజా దారుణ పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో చోటామోటా లీడర్లు తప్ప ఎవరూ లేరని ప్రజలు అంటున్నారు.బిఅర్ ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ఉన్నాయి మాత్రమే ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో కేవలం 6 మాత్రమే ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు మేనిఫెస్టోలో లేనివి చెబుతున్నారని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమం ఎంతో బాగుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో మా గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని మా మద్దతు బిఆర్ఎస్ పార్టీకే ఉంటుందని గ్రామాల ప్రజలు అంటున్నారు.


## కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లేని మాటలను నమ్మకండి

- వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

కోటపల్లి, నవంబర్ 07, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లేని మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.మంగళవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోటపల్లి మండలంలోని బార్వాద్ గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు వేస్తే కమిషన్ల బాధ తప్పదని, టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదిస్తే ప్రజలకు మంచి పరిపాలన వ్యవస్థ లభిస్తుందని అన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పించన్లు రూపాయలు 5016 కుపెంచుతామని, సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 3000 రూపాయలు ప్రతి నెల ఇస్తామని ఆయన అన్నారు. అగ్రవర్ణ పేదలకు ప్రతి మండలంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని, కెసిఆర్ బీమా పథకంతో కుటుంబంలో ఎవరైనా మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని ఆయన అన్నారు. అన్నపూర్ణ పథకం కింద ప్రతి రేషన్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తామని, కెసిఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద 15 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే వికారాబాద్ నియోజకవర్గ సమస్యలను తీరుస్తానని అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎస్ఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారంటీ గ్యారెంటీ లేని పార్టీ కాంగ్రెస్

- అడ్రస్సు లేని పథకాలు ఆరు గ్యారెంటీలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి



వికారాబాద్, నవంబర్ 07, (మనం ప్రతినిధి): తాండూరు, కాంగ్రెస్ పార్టీవి ఆడ్రస్ లేని పథకాలు ఆరు గ్యారెంటీలు, వారెంటీలేని పథకాలను నమ్మొద్దని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 4వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి పాల్గొన్నారు. మహిళ నేతలతో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపుకోసం సహకరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్రస్‌లేని ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించిందన్నారు. వ్యారెంటీలేని గ్యారెంటీ పథకాలను నమ్మొద్దని, కాంగ్రెస్ మోసానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీపా నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, ఫ్లోర్ లీడర్ శోభారాణి, మహిళ అధ్యక్షురాలు సంగీత ఠాకూర్, ఉర్దూ ఘర్ మాజీ చైర్మన్ అబ్దుల్ సలీం. అక్రమ్, యువనాయకులు రమేష్ టైలర్. మహిళ నాయకులు అనిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపుకై తనయుడు ప్రచారం

- కలిసొచ్చే కాలానికి
- నడిసొచ్చే కొడుకు అన్నతరహాలో
- నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఆయన తనయుడు ప్రచారం



కోడంగల్, నవంబర్ 07, (మనం న్యూస్): బిఆర్ఎస్ తరపున మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పట్నంనరేందర్ రెడ్డి మరియు ఆయన సోదరుడు గనుల శాఖ మంత్రి పట్నంమహేందర్ రెడ్డిలు కలిసి నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. పట్నంబ్రదర్స్‌గా ఇప్పటికే ప్రజల మదిలో చోటుసంపాదించుకున్నారు. పట్నంబ్రదర్స్ తమ రాజకీయ నేర్పుతో తమదైన శైలిలో ప్రజలను ఆకట్టుకుంటూ కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రతిఒక్కరిని తట్టి పలుకరిస్తూ ప్రతిరోజూ ప్రజల్లో ఉంటున్నారు. ఇదిలా ఉండగా నరేందర్ రెడ్డి తనయుడు హితీష్ రెడ్డి తనదైన రీతిలో ప్రజల చెంతకు చేరుతున్నారు. తన తండ్రి గెలుపుకు తనవంతు కృషి చేయాలని, కలిసొచ్చే కాలానికి-నడిసొచ్చే కొడుకు అన్నరీతిలో ప్రచారంలో మునిగి పోయాయి బిఆర్ఎస్ యువనాయకులతో కలిసి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో తానూ ప్రచారం కొనసాగిస్తున్నారు. సోమవారంరోజు దుద్యాల మండలంలోని దుద్యాల, హకీంపేట గ్రామాల్లో పర్యటిస్తుండగా ఒక మహిళా అతడిని అక్కున చేర్చుకుని ముద్దుపెట్టుకుంది ఈచిత్రం పలువురిని ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో హితీష్‌రెడ్డికి తోడుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగె శ్రీనివాస్, ఉప్పరి మహేందర్ తదితర యువకులు ఆయనకు తోడుగా నడుస్తున్నారు.

## రోహిత్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వండి

- పేదల పక్షాన నిలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వం,
- తాండూరు అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి
- వికారాబాద్ జెడ్పీటిసి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి ప్రమోదిని రెడ్డి



వికారాబాద్ నవంబర్ 07, (మనం ప్రతినిధి) తాండూరు, పేదల పక్షాన నిలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రైతుల పక్షాన నిలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తల్లి ప్రమోదిని రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు తాండూర్ మండలం గౌతాపూర్, అల్లాపూర్, సిరిగిరి పెట్, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో పైలెట్ రోహిత్ రెడ్డి తల్లి వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి పలువురు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని అత్యంత మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆప్తుడుగా అన్నయ్యగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ తాండూర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు శకుంతల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమా శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీరప్ప, నాయకులు జైపాల్ రెడ్డి, శామప్ప, యం శ్రీనివాస్, సిరిగిపేట్ సర్పంచ్ రాధిక, మాజి వైస్ ఎంపీపీ తుప్పుడు శేఖర్, వెంకటేష్ , ఎంపిటిసిలు సాయి రెడ్డి, వసంత్ కుమార్, పార్టీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పర్వతపూర్ సర్పంచ్ లాల్ రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

వికారాబాద్, నవంబర్ 07, (మనం ప్రతినిధి): తాండూరు బీఅర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారు అన్నారు. తాండూరు మండలం చేంగోల్ గ్రామానికి కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం రోజు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ మల్లేశ్వరి శేకర్ గౌడ్, సీనియర్ నాయకులు వేణు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీఅర్ఎస్ మానిఫెస్టోను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ మోసాలను బయటపెట్టాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తాండూరుకు అత్యధిక నిధులు తీసుకువచ్చిన విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి నామినేషన్ వేసిన కాకులారం శ్రీనివాస్



కోడంగల్, నవంబర్ 07, (మనం న్యూస్): కోడంగల్ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నుండి కోడంగల్ మండలానికి చెందిన కాకులారం శ్రీనివాస్ సోమవారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి ఇప్పటికే ప్రజల్లో గుర్తింపు పొందిన తాను ఎమ్మెల్యేగా బరిలో నిలవడానికి సిద్ధమైనట్లు తాను తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు తమ అమూల్యమైన ఓటును చీపురు కట్ట గుర్తుపై వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటున్నారు. ఈకార్యక్రమంలో ఆప్ పార్టీ కోడంగల్ మండలాధ్యక్షుడు మహమ్మద్ రహీం, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్, యూత్ వింగ్ అధ్యక్షుడు బాలరాజు, మరియు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కోసం నేటి సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి సి నారాయణ రెడ్డి



వికారాబాద్, నవంబర్ 07, (మనం ప్రతినిధి): పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బుధవారం 8.11.2023 సాయంత్రం 5:00 గంటల వర కు సంబంధిత రిటర్నింగ్ అధి కారులకు ఫారం-12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మంగళవారం తెలియ జేశారు. 80 సంవత్సరాలు వయస్సు గల వయవృద్ధులు,40 శాతం కంటే ఎక్కువ అంగ వైకల్యం గల వికలాంగులు అలాగే అత్యవసర సేవలు అందించే ప్రభుత్వ శాఖలైన వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, రైల్వే శాఖ, పోస్టల్ శాఖ మొదలగు అత్యవసర శాఖ లతో పాటు కోవిడ్ దీర్ఘకాలిక బాధితులు తమ ఓటు హక్కు ను పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు వెంట నే బుధవారం సాయంత్రం 5:00 గంటల లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఫారం -12 డి ద్వారా ఓటరు జాబితా లో ఉన్న పూర్తి వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసు కోవాలని ఆయన తెలియజేశారు.




**మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఆర్కే పురంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ గెలిపించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, బిఆర్ఎస్ మేనిఫెస్టోను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**

**- ఎల్బీనగర్, మనం న్యూస్**

# మరో ధర్మభిక్షంలా.... ప్రజా సేవ చేస్తా

- పేట సెగ్మెంట్‌లో నీలి జెండా ఎగురవేస్తాం
- ప్రజలకు మరింత భరోసాగా పాలనను కొనసాగిస్తాం
- పార్టీలకు అతీతంగా తనకు మద్దతు పలుకుతున్నారు
- ఈ నియోజకవర్గ జనం చైతన్యవంతులు
- బహుజనులను అణగదొక్కాలని చూస్తే ఊరుకోం

: వట్టె జానయ్య





సూర్యాపేట, నవంబర్ 07, ( మనం ప్రతినిధి): సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడతానని బహుజన సమాజ్ పార్టీ నాయకుడు వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం నియోజవకర్గ పరిధిలోని ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని మంగళ్‌తండా, పేట రూరల్ పరిధిలోని ఇమాంపేట, పట్టణంలోని 17, 34వ వార్డులలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన కార్యకర్తలు వట్టె జానయ్య సమక్షంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన ప్రజలను కేవలం పాలకులు ఓటు బ్యాంకు రూపంలోనే చూసారే తప్పపదవుల విషయంలో మాత్రం వివక్ష చూపారని విమర్శించారు. 50 ఏళ్ల క్రితం బిసి బిడ్డ ధర్మబిక్షం సూర్యాపేట శాసన సభ్యుడిగా ఎన్నికై నిస్వార్థంగా ప్రజా సేవ చేశాడని, ఆయన స్ఫూర్తితోనే నేడు బహుజన వాదాన్ని ముందుకు తీసుకొచ్చానని తెలిపారు. అధికార పార్టీ నాయకులు తనపై ఎన్ని నిర్భందాలకు గురి చేసిన చివరకు తనను అంతమొందించాలనే కుట్రలు చేసిన, వాటన్నింటిని ఎదుర్కోని బహుజనుల అభివృద్ధి కోసం నడుం బిగించారని అన్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా 60 శాతానికి పైగా ఉన్న బహుజన బిడ్డలకు రాజ్యాధికారమే లక్ష్యంగా నీలి జెండాను ముందుకు తీసుకెళుతు, పేట సెగ్మెంట్‌లో తొలిసారి బిఎస్పీని గెలిపిస్తారని ఆశభావం వ్యక్తం చేశారు. ప్రజలకు మరింత భరోసాగా ఉండేలా పాలనను కొనసాగిస్తానని, బహుజన బిడ్డగా అసెంబ్లీలో అడుగు పెట్టి నిరంతరం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అనగారిన వర్గాలకు పదవులు దక్కే విధంగా పోరాటం చేస్తానని, ఈ నియోజకవర్గంలో ధర్మ బిక్షం లాంటి మహోన్నత వ్యక్తిని గెలిపించుకున్న ఈ నేల, అదే స్ఫూర్తితో తనకు విజయాన్ని చేకూర్చుతారని తెలిపారు. ఇప్పటికే ప్రతి పక్ష పార్టీలు బహుజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని, ప్రజలు దీనిని గమనించాలని పేర్కొన్నారు. బహుజనులను అణగదొక్కాలని చూస్తే ఊరుకోబోమని, అక్రమ కేసులకు భయపడే ప్రసక్తేలేదన్నారు. ఇప్పటికే పార్టీలకు అతీతంగా తనతో మాట్లాడుతూ మద్దతు పలుకుతున్నారని వెల్లడించారు. సూర్యాపేట ప్రజలు విజ్ఞానవంతులని, అధికార పార్టీ చేసిన ఆకృత్యాలను అన్ని గమనిస్తున్నారని, అభివృద్ధిపేర బినామీల చేత కోట్ల రూపాయాలను దోచుకున్న చరిత్ర మంత్రిదని, చైతన్య వంతులైన ప్రజలు తెలుసుకుని బిఎస్పీని గెలిపించాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాలు, జిల్లా కేంద్రానికి చెందిన ఉదయ్, నాగరాజు, ప్రేమ్‌కూమార్, మల్సూర్, ఆశోక్, పురుషోత్తం, ప్రవీణ్, నగేష్, సైదులు, సంతోష్, మహేష్, వెంకటేష్, నర్సింహతో పాటు వివిధ పార్టీలకు చెందిన 500 మంది కార్యకర్తలు బిఎస్పీ కండువ కప్పుకున్నారు.

## ఖాళీ అవుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ : సంకినేని



సూర్యాపేట టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్): సూర్యాపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలోని నాయకులు, కార్యకర్తలు బిజెపిలోకి చేరడంతో ఆ పార్టీలు ఖాళీ అవుతున్నాయని, రోజురోజుకు బిజెపి లోకి వలసలరోజు పెరిగిపోతుందని ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇవ్వడంతో నియోజకవర్గంలోని విజ్ఞులైన ప్రజలంతా బిజెపికి మద్దతు పలుకుతున్నారని అన్నారు. బిజెపితోనే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. అనంతరం పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పల్లపు లింగయ్య, వీరయ్య, పరశురాములు, ఆశోక్, రాము, అఖీల్, మీనయ్య, రాములు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో ఒరిగేదేమి లేదు



సూర్యాపేట టౌన్, నవంబర్ 07, (మనం న్యూస్): 2014 ముందు సూర్యాపేట, తర్వాత సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని 46 వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేటలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని, 24 గంటల పాటు విద్యుత్‌ను ఇస్తున్న రాష్ట్రం తెలంగాణనేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఒరిగేదేమిలేదని కర్ణాటక పరిస్థితి ఇక్కడ రావొద్దన్నారు. మూసి మురికి నీటికి స్వస్తి పలికి స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నామని, ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తెచ్చిన ఘనత జగదీష్‌రెడ్డిదేనని, మరోసారి మీ ఆమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరారు.

## పంట పెట్టుబడికి రూ. 10 వేలు



తిరుమలగిరి, నవంబర్ 07, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు పంట పెట్టుబడికి ఎకరాకు రూ. 10 వేలను అందిస్తున్నారని, 24 గంటల ఉచిత విద్యుత్‌ను, గోదావరి జలాలతో సాగు నీరు, ఏ కారణంచేతనైన రైతు మృతి చెందుతే బీమా సొమ్ము రూ. 5లక్షలను అందించే విధంగా పథకాలను ప్రవేశ పెట్టాడని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తొండ, మర్రికుంట తండా, వెలిశాల తదితర గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేయడానికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌ను తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగితే కేసిఆర్ కిట్ అందించి దీంతోపాటుగా రూ. 13వేలు ఆడబిడ్డకు, రూ. 12వేలు మగబిడ్డకు అందిజేస్తున్నామని పేర్కొన్నారు. మరోకసారి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే వంట గ్యాస్ ధర రూ. 400కు, రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్మల స్నేహలత, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, జడ్పిటిసి అంజలి, సర్పంచ్‌లు శాతవాహనరావు, వీరయ్య, పార్టీ నాయకులు రఘునందన్‌రెడ్డి, యాదగిరి, సతీష్ కూమార్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ



సూర్యాపేట, నవంబర్ 07, (మనం ప్రతినిధి): రాష్ట్రంలో కోటి ఎకరాల భూమిని సాగులోకి తెచ్చి, ఒక కోటి యాభై లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించిందని రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నేటికి 30 నుండి 40 శాతం ప్రజలు ఒక పూట తిండితిని రెండు పూటలు పస్తులుంటుంటే, మూడు పూటల ప్రజలకు తిండి పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణానే అని అన్నారు. అది బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆశయాల మేరకు పని చేశానని, ప్రపంచస్థాయి పట్టణాల సరసన సూర్యాపేటను చేర్చడమే నా స్వప్నమని, రానున్న ఎన్నికల గురించి తామేమి ఆలోచించడంలేదని భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ఆలోచిస్తున్నామని, సూర్యాపేటకు పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. గతంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని సూర్యాపేట నేడు స్మశాన వాటికలో షూటింగ్‌లకు కేరాఫ్‌గా నిలిచిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని కోరారు. నూటికి నూరు శాతం మ్యానిఫెస్టోను అమలు చేసిన రాష్ట్రం ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.

## ఉత్తమ్ గెలుపు- అభివృద్ధికి మలుపు

- వార్డుల్లో ఉత్తమ్ గెలుపుకై ప్రచారం



హుజూర్‌నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): పట్టణంలోని 10వ వార్డు, 5వ వార్డు, 229వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంఛార్జ్‌లు బాచిమంచి గిరిబాబు, కోలపూడి యోహాన్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ గెలిపించాలని కోరుతూ మంగళవారం కనకదుర్గమ్మ దేవాలయంలో, సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసిన అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు యరగాని నాగన్న, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావన్‌కుమార్, మదిర ప్రతాప్‌రెడ్డి, దాసా నాగేశ్వర్‌రావు, బచ్చు రామారావు, రేపాకుల కోటయ్య, పులిచింతల సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, చిట్యాల కృష్ణారెడ్డి, కంచర్ల అరవింద్‌రెడ్డి, దుగ్గి గుర్వమ్మ, నర్సిరెడ్డి, దేవరం సురేష్‌రెడ్డి, కంచెర్ల శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ,కోలపూడి దయాకర్, దగ్గుపాటి బాబురావు, కాంతయ్య, డేవిడ్,రాజేష్, అబ్రహం, ప్రవీణ్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.



## 10న సీపీఎం అభ్యర్థి మల్లు లక్ష్మీ నామినేషన్

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



హుజూర్‌నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రజా పోరాటాల రథసారథి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం కోడలు మల్లు లక్ష్మి ఈనెల 10న నామినేషన్ వేస్తున్న సందర్భంగా సీపీఎం కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ లౌకిక తత్వాన్ని కాపాడం, మహిళలకు 3శాతం రిజర్వేషన్లు, మహిళ రక్షణ చట్టాలు, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, జాబ్ క్యాలెండర్ కై మల్లు లక్ష్మి బరిలో ఉంటుందని సీపీఎం నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, మహిళలు, రైతులు, నిరుద్యోగ యువతియువకులు తమ మద్దతు ప్రకటించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారెపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు, పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, అనంత ప్రకాష్, యాకూబ్, నగేష్, పాండునాయక్, సైదులు, వెంకన్న, మండల కార్యదర్శులు పోషనబోయిన హుస్సేన్, మల్లేశ్వర్‌రెడ్డి, బాలునాయక్, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే



తిరుమలగిరి, నవంబర్07, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థి ఎవరు వచ్చిన గెలుపు తద్యమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాలకుర్తి రాజయ్య అన్రాను. మంగళవారం మండల కేంద్రంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిశోర్‌కుమార్ పరిపాలన అన్ని రంగాలలో విఫలమైందని ఆయన పరిపాలనకు చరమగీతం పాడాలని అన్ని మండలాల మండలశాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రుద్రమ చెరువు రిజర్వాయర్ తుంగతుర్తిలో వంద పడకల హాస్పటల్ తిరుమలగిరిలో బస్ డిపో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతనకల్లో పలు గ్రామాలకు బీటీ రోడ్లు రహదారులు మంజూరు చేయిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై స్థానిక బీఆర్ఎస్ నాయకుల అరాచకాలపై ప్రశ్నిస్తున్న యువకులపై పలుమార్లు దౌర్జన్యంగా దాడులకు పాల్పడ్డారని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రకృతి వనరులు దోపిడికి గురవుతున్నాయని స్థానిక సంపదను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దళిత బంధు పథకంలో 100కోట్ల అవినితి జరిగిందని ఆరోపించారు. పలు మండలాల్లో రైతుల భూములు బలవంతంగా కబ్జా చేశారని ఎదురు తిరిగిన రైతులను హత్య చేశారని మళ్లీ బీఆర్ఎస్ గెలిస్తే భూములు కబ్జా అవుతున్నాయన్నారు. ఎన్నికల్లో బుద్ది చెప్పాలని కోరారు. ఈకార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నియోజకవర్గ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాగం సుధకార్‌రెడ్డి, దొంగరి గోవర్ధన్, అన్నెబోయిన సుధాకర్, పోలెబోయిన లింగయ్య, మోరపాక సత్యం, తొడుసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో 4 నామినేషన్లు



హుజూర్‌నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఇప్పటి వరకు 4గురు అభ్యర్థులు 4నామినేషన్లు వేశారని మంగళవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. హుజూర్‌నగర్‌లో నామినేష్ వేసిన వారిలో, 1. వసుకులసైదమ్మ(ఎంసీపీఐయూ), 2. గంగిరెడ్డి కోటిరెడ్డి (స్వతంత్ర), 3. ఉపేందర్ తండు (స్వతంత్ర), 4, జాజుల శ్రీకాంత్(స్వతంత్ర)లు దరఖాస్తు చేసుకున్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజ సహిత పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రసాదనివేధన నిర్వహించి భక్తులకు నివేధించారు. ఈ కార్యక్రమలో ఆలయ ఈవో ఎంపీ. లక్ష్మణ్‌రావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార చార్యులు, మనోహర చార్యులు, అయ్యప్ప స్వాములు యరగాని రామస్వామి, గుర్వయ్య, వెంకన్న, చందు, పవన్, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, యరగాని కిరణ్, యరగాని రమేష్, ఉపేందర్, గోపాలకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా


- ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



హుజూర్‌నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం 24వ వార్డు ఇంఛార్జ్ తండు సాయిరాం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలంయలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా ఉంటుందని అభివృద్ధి సంక్షేమం కావాలంటే కారు గుర్తుపై ఓటు వేసి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, నాగరాజు, పర్వతాలు, రాజేష్, రేణుక, వరలక్ష్మి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపునకు కృషి చేస్తా

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి



హుజూర్‌నగర్, నవంబర్ 07, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుస్తారని ఆయన గెలుపుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గత కొంతకాలంగా అసమ్మతి నేతగా ఉన్న జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వారితో మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ముఖ్యనాయకులు విబేదాలు పక్కనపెట్టి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుంది



జాజిరెడ్డిగూడెం, నవంబర్ 07, (మనం న్యూస్): బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని వేల్పుచర్ల సర్పంచ్ ఖమ్మంపాటి కర్ణాకర్ అన్నారు. మంగళవారం వేల్పుచర్ల గ్రామంలో ఖమ్మంపాటి సులోచన, సంపతి సుశీలను పరామర్శించి వారి కుటుం బాలకు రూ. 5000చొప్పున రూ. 10000వేలు అందించారు. ఈకార్య క్రమంలో ఉపసర్పంచ్ రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం పాటి నరేష్, కోఆర్డినేటర్ అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు సంపతి కిరణ్, మధుసూధన్, సాంబయ్య, ప్రశాంత్, సైదులు పాల్గొన్నారు.

## రాబోయే మూడు రోజుల్లో

- నాపై దర్యాప్తు సంస్థల సోదాలకు అవకాశం
- మాజీ ఎంపీ పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



ఖమ్మం రూరల్, నవంబర్ 7, (మనం న్యూస్): రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని, రాబోయే మూడు రోజుల్లో తనపై తన కుటుంబ సభ్యులపై దర్యాప్తు సంస్థలు రైడ్ చేయబోతున్నాయని మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రోజు తప్పు చేయలేదు. తప్పు చేయబోమని చెప్పారు. ప్రజాస్వామ్య బద్ధంగా తనపై ఏ రైడ్స్ చేసుకున్నా తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. మంగళవారం ఓ మీడియా సంస్థతో పొంగులేటి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అక్రమంగా కాజేసిన లక్ష కోట్ల ప్రజాధనాన్ని ఉపయోగించి ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, అయితే గెలుపు సాధ్యం కాదని తెలిసే కేంద్రంలోని బీజేపీ సర్కార్తో కలిసి కాంగ్రెస్ నేతలపై ఐటీ రైడ్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు. తనతో పాటు రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును కేటీఆర్ టార్గెట్ చేయబోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్లోని ముఖ్య నాయకులను ఓడించేందుకు బీఆర్ఎస్ వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు ఇప్పటికే వాటిని ఆయా నియోజకవర్గాలకు చేరవేశారని ఆరోపించారు. అహంకారంతో వ్యవహరిస్తున్నది నేనా లేక కల్వకుంట్ల కుటుంబమా అనేది తెలంగాణ ప్రజలకు తెలుసని పొంగులేటి అన్నారు. ప్రజాస్వామ్యం అనే ముసుగులో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు సృష్టిస్తోందని దుయ్యబట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు తాకనివ్వనని తాను చేసిన ఛాలెంజ్కు కట్టుబడి ఉన్నానన్నారు. తాను మళ్లీ చెబుతున్నానని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ పార్టీ, సీపీఐ కూటమి గెలుచుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. 72 నుంచి 78 సీట్లతో డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతున్నదన్నారు. ఆరు గ్యారెంటీలకు తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సీపీఎంతోనూ ఏఐసీసీ నేతలు చర్చలు జరుపుతున్నారని వారితో పొత్తు కుదరడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

## 9న మల్లు భట్టి విక్రమార్క నామినేషన్

- కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- అమ్మా ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని



మధిర, నవంబర్ 7, (మనం న్యూస్): మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈనెల తొమ్మిదో తారీఖున 11 గంటల 45 నిమిషాలకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేసున్నట్లు అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని విక్రమార్క యువత సూర్య విక్రమాదిత్య మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకటరమణ గుప్త తెలిపారు. భట్టి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 9న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఉదయం తొమ్మిది గంటలకి కార్యకర్తలందరూ క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడం జరుగుతుంది అన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభా ప్రాంగణం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సర్వీస్‌లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్

- జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్

ఖమ్మం, నవంబర్ 7, (మనం బ్యూరో): అత్యవసర సర్వీస్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో 13 రకాల అత్యవసర సేవల రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, అత్యవసర సర్వీస్లకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోనేందుకు వీలుగా ఫా రం-12(ఈ)లు అందించారని వివరించారు. ఇందులో వైద్య, అగ్ని మాపక, విద్యుత్, పోలీస్, తదితర శాఖలు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ కవరేజి విధులు చేపట్టే పాత్రికేయులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందన్నారు. పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇవిఎం కదలికలకు ఉపయోగించే బస్సుల డ్రైవర్, కండక్టర్లకు, హమాలీలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా.బి. మాలతి, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ కష్టాల్లో తోడుంటా.. మరోసారి అవకాశం ఇవ్వండి

- మరింత అభివృద్ధి చేస్తా
- బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు



కరకగూడెం, నవంబర్ 7, (మనం న్యూస్): మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నేను మీ బిడ్డను మీ బాధలు సమస్యలను తెలిసిన వ్యక్తిని మీ కష్టాల్లో తోడుంటా ఆపద వస్తే ఆదుకుంటా మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కెసిఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతున్నదన ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. మహిళలకు నెలనెల 3 వేలు ఇవ్వడంతో పాటు అన్నపూర్ణ పథకం కింద రేషన్ షాపు ద్వారా సన్నబియ్యం మహిళా సంఘాలకు మరింత బలోపేతం చేయడం సౌభాగ్య లక్ష్మి పథకం మహిళలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.ఆసరా పింఛన్లు రానున్న ఐదేళ్లలో 5 వేలు దివ్యాంగుల పెన్షన్లు 6వేలకు పెంపు వ్యవసాయానికి రైతు బంధు పదహారువేలు పెంపు మహిళలకు గ్యాస్ సిలిండర్ 400కు ఆరోగ్యశ్రీ 15 లక్షలు పెంపు ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు అగ్రవర్ణ పేదలకు రాష్ట్రంలో 119 రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి పథకాలు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారనిపినపాక నియోజకవర్గం ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని ఆయన కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సాధించింద అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అని ఆయన అన్నారు ప్రభుత్వ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి ప్రజల మోసం చేస్తున్నాయని అలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం. నరసింహారావు,మండల అధ్యక్షులు రావుల. సోమయ్య,ఎన్నికల మండల ఇంచార్జీ రావుల. శ్రీనువాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పాయం.రాజబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దయాకర్ రావు పతనం మొదలైంది

- ఎర్రబెల్లికి రాజకీయ బిక్ష పెట్టిందే 'యతి' కుటుంబం
- నెమరుగొమ్ముల కుటుంబాన్ని రాజకీయాలకు దూరం చేశాడు
- వడ్డేకొత్తపల్లి గ్రామ ప్రజలకు నేను ఋణపడి ఉన్నా..!
- యశస్విని ఝాన్సీ రెడ్డితోనే పాలకుర్తిలో అభివృద్ధి సాధ్యం
- 9న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు



పెద్దవంగర, నవంబర్ 7, (మనం న్యూస్): పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు పతనం మొదలైందని మాజీ మంత్రి నెమరుగొమ్ముల యతిరాజారావు కుమారుడు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, ప్రస్తుత సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. సోమవారం రాత్రి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రవీణ్ రావు, మహబూబాబాద్ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు నెహ్రు నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ జ్యోతి వెంకన్న,పోచంపల్లి ఉప సర్పంచ్ చంద్రశేఖర్ లతో పాటు ముఖ్య నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి యతి రాజారావు కుమారుడు ప్రవీణ్ రావు సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమనే ఉద్దేశంతో పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నామని, పాలకుర్తిలో కారు ఖాళీ అయిందని, మీరంతా ఏకమై కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ.. బై.. బై.. బావ అంటూ దయాకర్ రావును ఉద్దేశించి ప్రసంగం మొదలు పెట్టారు. వడ్డేకొత్తపల్లితోనే నీ పతనం మొదలైందని పాలకుర్తి నుండి పర్వతగిరి పంపే దాకా నిద్రపోనని దయాకర్ రావుకు సవాల్ విసిరారు. ఇక కాస్కో దయాకర్ రావు చూసుకుందాం నన్ను రాజకీయాలలోనే లేకుండా చేద్దామనుకున్నావు, కానీ వడ్డేకొత్తపల్లి ప్రజలు నన్ను నిండు మనసుతో దీవించి పునర్జన్మనిచ్చి రాజకీయాలలోకి వదిలారు, వారికి నేను జన్మజన్మల రుణపడి ఉంటానని భావోద్వేగానికి లోనయ్యారు, పాలకుర్తి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు గెలిచినా అభివృద్ధి మాత్రం శూన్యమని ప్రజలు గమనించారు కాబట్టే నిన్ను ఇంటికి పంపేందుకు కంకణం కట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఝాన్సీ రెడ్డి ఆహ్వానం మేరకు నేను నాతో పాటు అనుచర గణంతో తొమ్మిదో తారీఖున రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరతానని తెలిపారు, కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపును ఎన్ని కుయుక్తులతో దయాకర్ రావు అడ్డుకున్నా కూడా ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, బాపిరెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, తోటకూరి శ్రీను, పూర్ణచందర్, శ్యామ్, మల్లేష్, రమేష్, అనిల్, యాకన్న,స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో కమల్ రాజు ప్రచారం

- గ్రామాల్లో హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు






మధిర/చింతకాని, నవంబర్ 7, (మనం న్యూస్): కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని తద్వారా మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు.మంగళవారం నాడు ఉదయం చింతకాని మండలంలోని వందనం, కోదుమూరు, రాఘవపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు అందించే గెలుపుతో మీ ఇంటి వాడిగా అందరికీ అండగా నిలబడతానన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి రాజకీయ లబ్ధి కోసం హైదరాబాదులో ఉండే ఎమ్మెల్యే కావాలో లేదా మీ మధ్యనే ఉంటూ మధిరలో అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలో నిర్ణయించుకోవాలన్నారు. చింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. దళిత బంధు పథకం కింద ఆర్థిక భరోసా కల్పించి మీకు అందరికీ అండగా నిలిచిన కేసీఆర్ గారికి కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. మళ్లీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బీఆర్ఎస్ అని అందులో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బందు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు. కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని ఏ సమయంలో రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాలని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ను అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు.. పకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో మౌలిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. అయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్ రాజు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు.

# జూలూరుపాడులో మారిపోనున్న సమీకరణాలు

- పొంగులేటి ఆధ్వర్యంలో నేడు భారీ చేరికలు



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7 (మనంప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయకులు ప్రకటించిన అనంతరం జూలూరుపాడు మండలంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. నేడు పొంగులేటి సమక్షంలో పలు పార్టీల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఎన్నికల సీజన్లో ఏ క్షణానికి ఆక్షణం రాజకీయ సమీకరణ వేగంగా మారిపోతున్నాయి. అందరికంటే ముందుగా రాష్ట్ర పాలక పార్టీ బిఆర్ఎస్ అసెంబ్లీ స్థానాలలో తన అభ్యర్థులను ప్రకటించింది. ప్రధాన ప్రత్యర్థి పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, పొత్తులు తేలక కొన్ని స్థానాలలో ఆలస్యంగా తన అభ్యర్థులను ప్రకటించింది. ఇక వైరా నియోజకవర్గ విషయానికి వస్తే ప్రస్తుత ఎమ్మెల్యే లావుడియా రాముల నాయక్ గత ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ నాశించి భంగపడి ఇండిపెండెంట్గా బరిలోకిదిగి, అప్పటి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గత ఎమ్మెల్యే మదన్లాల్ పై విజయం సాధించారు. ఆ తర్వాత కొద్ది కాలానికే ఇండిపెండెంట్గా గెలిచిన లావుడియా రాముల నాయక్ అధికార పార్టీ బి ఆర్ ఎస్లో చేరారు. దీంతో జూలూరుపాడు మండలంలో అధికార పార్టీలోనే రెండు గ్రూపులుగా నాయకులు క్యాడర్ విడిపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎన్నికలలో సిట్టింగ్ ఎమ్మెల్యే రాములు నాయక్ ను కాదని, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించింది. బిఆర్ఎస్ లో అందరూ కలిసి పని చేయాలని నిర్ణయించినప్పటికీ, ఇరువర్గాలు ఎడమొహం పెడముఖంగా ఉంటున్నాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎమ్మెల్యే అభ్యర్థి మదన్లాల్ తమకు కనీసం సమాచారం ఇవ్వడం లేదని కొందరు నాయకులు సర్పంచులు ప్రెస్ మీట్ లు పెట్టి మరి తమ అసహనాన్ని వెల్లడించారు. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ పార్టీను కాదని కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గంలో తమ అభ్యర్థి విజయాబాయి టికెట్ దక్కించుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తూ వచ్చారు. కానీ అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాళోత్ రామదాసు నాయక్ కాంగ్రెస్ పార్టీ టికెట్ను దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జూలూరుపాడు రానున్నారు. ఈ నేపథ్యంలో జూలూరుపాడు లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో భారీ సంఖ్యలో ఇతర పార్టీల నుండి ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు సుమారు 500కు పైగా పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు, ఈ చేరికలు అన్ని పార్టీల కంటే బిఆర్ఎస్ పార్టీకే తీవ్ర నష్టం చేకూరుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపు కోసం తామంతా కృషి చేస్తామని వారు ప్రకటించారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన కేసీఆర్

- బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్



వైరా, నవంబర్ 7, (మనం న్యూస్ ): ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతుందని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని గండుగలపాడు, లక్ష్మీపురం, ముసలమడుగు తదితర గ్రామాల్లో మంగళవారం వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గండగలపాడు, ఆంజనేయస్వామి దేవాలయంలో, లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చర్చిలో ప్రార్థన జరిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ను మూడోసారిగా ముఖ్యమంత్రిగా చూడాలన్నది ప్రజల అభిప్రాయమని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనమందరము మూడోసారిగా ముఖ్యమంత్రిగా చూడాలని, కారు గుర్తుపై ఓటు వేసి మదన్ లాల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి, అపర భగీరథుడు అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం మదన్ లాల్ కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామ గ్రామాన మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి పావని, వార్డ్ కౌన్సిలర్, వనమా విశ్వేశ్వర రావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మీకు సేవ చేయడానికి వచ్చాను

- ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డి



తొర్రూరు, నవంబర్ 7 (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి కాకిరాల హరిప్రసాద్ రావు అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలములోని కొమ్మనపల్లి తండా, చింతలపల్లి, జీకే తండా, అమ్మాపురం, కానాపురం, జన్మస్థానపురం, గుర్తూరు, సోమవారం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్ రావు మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆమె దుయ్యబట్టారు. డబల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బందు అని చెప్పుకుంటూ కాలం గడిపాడే కానీ అభివృద్ధి చేసింది శూన్యం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి పర్వతగిరికి సాగనంపాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయంలో ఇందిరమ్మ ఇల్లు, పేద బడుగు బలహీన వర్గాలకు పంచరాయి భూములను అందజేశారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పేద ప్రజలకు అండదండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆమె అన్నారు తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తు తెరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. మహిళలకు గ్యాస్, బస్సులలో ఫ్రీ, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000 పెన్షన్ అందిస్తామని భరోసా ఇచ్చారు. దయాకర్ రావు మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సోమరాజశేఖర్, భూసాని రాము, గజానంద్, ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, అచ్చిరెడ్డి, మైబూ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ కాటన్ మల్లారెడ్డి, గాండ్ల సంజీవ, వెంకట్ రెడ్డి, వడ్లకొండ కుమార్, కుశాల్, సుధా, ఎల్ల గౌడ్, మహేష్, చంటి, గూగుల్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మాకు డబ్బులివ్వాలంటే బాగా ఆడాలిగా..!

టీమిండియా వెటరన్ పేసర్ మహ్మద్ షమీ వరల్ కప్లో అదరగొడుతున్నాడు. ఈ మెగా టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్లలో భారత్ అతడిని పక్కనబెట్టింది. కానీ న్యూజిలాండ్తో మ్యాచ్ నుంచి ఎంట్రీ ఇచ్చిన షమీ.. నాలుగు మ్యాచ్లలోనే ఏకంగా 16 వికెట్లు పడగొట్టి భారత విజయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ షమీకి బంతినివ్వడమే ఆలస్యం వికెట్ తీయడానికి అన్నట్టుగా సాగుతోంది అతడి విధ్వంసం. షమీ ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్న నేపథ్యంలో అతడి మాజీ భార్య హసీన్ జహాన్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఓ టీవీ ఛానెల్ చర్చలో పాల్గొన్న హసీన్కు షమీ ప్రదర్శనపై ప్రశ్న ఎదురైంది. దీనిపై ఆమె స్పందిస్తూ.. తానేం క్రికెట్కు గానీ క్రికెటర్లకు అభిమానిని కాదని తెలిపింది. 'వరల్ కప్లో ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ అతడు మంచి ప్రదర్శనలు చేస్తూ ఇలాగే ఆడితే అతడికి భారత జట్టులోనే ఉంటాడు. బాగా సంపాదిస్తాడు. అది మా భవిష్యత్తు మరింత సురక్షితం చేస్తుంది' అని వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైలర్ అవుతోంది. షమీ-హసీన్ జహాన్లు 2014లో పెళ్లి చేసుకోగా 2015లో వారికి కూతురు జన్మించింది. కానీ 2018లో హసీన్.. షమీపై వేధింపుల కేసు నమోదుచేసింది. కొద్దిరోజుల క్రితమే గృహహింస కేసు కింద కోల్కతా కోర్టు.. షమీ, హసీన్కు నెలకు లక్షా ముప్పై వేల రూపాయలు భరణంగా చెల్లించాలని ఆదేశించింది. 2018 నుంచి ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు.

## వరల్డ్కప్లో అఫ్గాన్ హిస్టరీ..

- మెగాటోర్నీలో హయ్యస్ట్ స్కోరు..

వన్డే ప్రపంచకప్లో సంచలన విజయాలు నమోదుచేస్తున్న అఫ్గానిస్తాన్.. తాజాగా ముంబై వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్లో పలు రికార్డులు నమోదు చేసింది. ఆసీస్తో మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్.. నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 291 పరుగుల భారీ స్కోరు చేసింది. తమ క్రికెట్ చరిత్రలో మూడో వన్డే ప్రపంచకప్కు ఆడుతున్న అఫ్గాన్కు ఈ మెగా టోర్నీలలో ఇదే అత్యధిక స్కోరు. అంతకుముందు అఫ్గాన్.. గత ప్రపంచకప్లో వెస్టిండీస్పై 288 పరుగులు చేసింది. వన్డేలలో అఫ్గాన్ హయ్యస్ట్ స్కోరు 338గా ఉంది. ఐర్లాండ్పై 2017లో ఆ జట్టు ఈ ఘనత సాధించింది.

### వరల్ కప్లో అఫ్గాన్ అత్యధిక స్కోరు వివరాలు

2023లో ఆస్ట్రేలియాపై ముంబైలో 291/5
2019లో వెస్టిండీస్పై లీడ్స్లో 288
2023లో పాకిస్తాన్పై 286/2
2023లో ఇంగ్లండ్పై 284

వాంఖెడే వేదికగా జరుగుతున్న మ్యాచ్లో అఫ్గాన్ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (129 నాటౌట్) అజేయ శతకం సాధించాడు. తమ వరల్ కప్ హిస్టరీలో ఇదే తొలిశతకం. ఈ మ్యాచ్లో అఫ్గాన్ మొత్తంగా 9 సిక్సర్లు బాదింది. ఒక ఇన్నింగ్స్లో 9 సిక్సర్లు కొట్టడం ఇదే ప్రథమం. అంతకుముందు 2019లో ఇంగ్లండ్పై అఫ్గాన్ 8 సిక్సర్లు కొట్టింది. చివరి పది ఓవర్లలో అత్యధిక పరుగులు సాధించడం అఫ్గాన్కు ఇదే తొలిసారి. ఆసీస్తో మ్యాచ్లో అఫ్గాన్.. చివరి పది ఓవర్లలో 96 పరుగులు సాధించింది. అంతకుముందు ఆ జట్టు.. ఇదే టోర్నీలో ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో చివరి పది ఓవర్లలో 68 పరుగులు చేయడమే ఇదివరకు హయ్యస్ట్ స్కోరు.

## టీమిండియా వరుస విజయాల వెనుక ఆ ఇద్దరూ..!



- సెమీస్లో విఫలమైతే..?

వన్డే ప్రపంచకప్లో టీమిండియా వరుస విజయాలతో జైత్రయాత్ర కొనసాగుతోంది. అసాధారణ ప్రదర్శనతో వరుసగా 8 మ్యాచ్లో గెలుపొంది ప్రత్యర్థులను అష్ట దిగ్బంధనం చేసింది. ఈ 8 మ్యాచ్లను టీమిండియా ఏకపక్షంగా ముగించడం మరో విశేషం. టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ ముందు ప్రత్యర్థి జట్లన్నీ తేలిపోయాయి. కనీస పోటీని ఇవ్వలేకపోయాయి. ఇంగ్లండ్తో పోరులో టీమిండియా కాస్త తడబడినా.. భారత బౌలర్లు నిప్పులు చెరిగి అసాధారణ విజయాన్ని అందించారు. ప్రస్తుత ప్రపంచకప్లో టీమిండియా తరహాలో మరే జట్టు కూడా ఆడటం లేదు. భారీ స్కోర్లతో బెంబేలెత్తించిన సౌతాఫ్రికా.. భార త బౌలింగ్ ముందు చిత్తయ్యింది. ఏ లెక్కన చూసుకున్నా.. ఈ మెగా టోర్నీలో టీమిండియాకు తిరుగే లేదనిపిస్తోంది. సంచలన ప్రదర్శనతో టేబుల్ టాపర్గా నిలిచిన టీమిండియా.. అందరి కన్నా ముందే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకున్నా..భారత అభిమానులను ఏదో భయం వెంటాడుతోంది. సెమీస్ గండం గట్టెక్కుతుందా? గతంలో మాదిరి నిరాశ పరుస్తుందా? అని ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. 2011 వరల్ కప్ విజయం తర్వాత టీమిండియా రెండు సార్లు సెమీస్లోనే వెనుదిరిగింది. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన 2015 ప్రపంచకప్లోనూ టీమిండియా వరుస విజయాలతో సెమీస్ చేరింది. రెండు గ్రూప్లు జరిగిన ఈ టోర్నీలో గ్రూప్-బీలో ఉన్న భారత జట్టు ఆడిన ఆరు మ్యాచుల్లో.. ఆరింటీ విజయ కేతనం ఎగరేసింది. మొత్తం 12 పాయింట్లు, పాజిటివ్ నెట్ రన్ రేట్తో సెమీస్లో అడుగు పెట్టింది. గ్రూప్-ఏలో రెండో స్థానంలో నిలిచిన ఆసీస్తో సెమీఫైనల్ మ్యాచ్ ఆడింది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో భారత్ ఓటమి పాలైంది. ఒత్తిడిని అధిగమించలేక ఓటమికి తల వంచింది. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లోనూ న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది. ఈ రెండు పరాజయాలే కాకుండా 2014 టీ20 ప్రపంచకప్ ఫైనల్, 2016 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2022 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్, డబ్ల్యూటీసీ 2021, 2023 ఫైనల్లోనూ ఓటమి పాలైంది. ఈ క్రమంలోనే ఫ్యాన్స్కు నాకౌట్ ఫోబియా పట్టుకుంది. దీనికి తోడుగా.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సూపర్ ఫామ్ కూడా ఫ్యాన్స్ను మరింత ఆందోళన పరుస్తోంది. తాజా టోర్నీలో టీమిండియా గెలిచిన 8 మ్యాచ్లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలో ఒకరు కచ్చితంగా రాణించారు. ఈ ఇద్దరూ విఫలమైతే పరిస్థితి ఏంది? అనేది ఫ్యాన్స్ను వెంటాడుతోంది. రోహిత్ ఔటైన సందర్భంలో విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. కోహ్లీ విఫలమైనప్పుడు రోహిత్ చెలరేగాడు. కానీ ఈ ఇద్దరూ విఫలమైన మ్యాచ్ లేదు. సెమీస్ మ్యాచ్లో ఈ ఇద్దరూ విఫలమైతే.. టీమిండియాకు కష్టాలు తప్పవని ఫ్యాన్స్ భావిస్తున్నారు. నాకౌట్ మ్యాచ్లో ఈ ఇద్దరికి గొప్ప రికార్డు లేకపోవడం కూడా అభిమానులను వేధిస్తోంది.

| ప్రత్యర్థి | రోహిత్ శర్మ రన్స్ | విరాట్ కోహ్లీ రన్స్ |
|---|---|---|
| ఆస్ట్రేలియా | 0 | 85 |
| అఫ్గానిస్తాన్ | 131 | 55 |
| పాకిస్థాన్ | 86 | 16 |
| బంగ్లాదేశ్ | 48 | 103 |
| న్యూజిలాండ్ | 46 | 95 |
| ఇంగ్లండ్ | 87 | 0 |
| శ్రీలంక | 4 | 88 |
| సౌతాఫ్రికా | 40 | 101 |

## జద్రాన్ చరిత్రాత్మక శతకం..


- ముంబైలో భారీ స్కోరు.. ఆస్ట్రేలియాకు అఫ్గాన్ షాకిచ్చేనా..?



ఇబ్రహీం జద్రాన్ చరిత్రాత్మక సెంచరీ (143 బంతుల్లో 129 నాటౌట్, 8 ఫోర్లు, 3 సిక్సర్లు)తో రాణించడంతో ఆస్ట్రేలియాతో ముంబై వేదికగా జరుగుతున్న మ్యాచ్లో అఫ్గానిస్తాన్.. కంగారూల ఎదుట పోరాడగలిగే స్కోరును నిలిపింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేస్తున్న అఫ్గానిస్తాన్.. నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 291 పరుగుల భారీ స్కోరు చేసింది. పటిష్టమైన బౌలింగ్ లైనప్ ఉన్న ఆస్ట్రేలియా బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న జద్రాన్.. ఇన్నింగ్స్ మొత్తమ్మీద ఒక్క లూజ్ షాట్ కూడా ఆడకుండా రాణించిన తీరు ఆకట్టుకుంది. జద్రాన్ నిలకడకు తోడు ఆఖర్లో రషీద్ ఖాన్ (18 బంతుల్లో 35 నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపులతో అఫ్గాన్ భారీ స్కోరు చేయగలిగింది. బౌలర్లు రాణించి ఈ మ్యాచ్లో కంగారూలకు గనక కాబూలీలు షాకివ్వగలిగితే అఫ్గానిస్తాన్ సెమీస్ రేసులో మరో ముందడుగు వేయడం ఖాయం. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్కు వచ్చిన అఫ్గాన్కు మరోసారి శుభారంభం దక్కలేదు. ఈ టోర్నీలో వరుసగా విఫలమవుతున్న రహ్మానుల్లా గుర్బాజ్ (21) మరోసారి పేలవ షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. అయితే వన్ డౌన్లో వచ్చిన రెహ్మత్ షా (44 బంతుల్లో 30, 1 ఫోర్)తో కలిసి రెండో వికెట్కు వంద బంతుల్లో 83 పరుగులు జోడించారు. ఈ జోడీని మ్యాక్స్వెల్ విడగొట్టాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిది (43 బంతుల్లో 26, 2 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. స్పిన్నర్లు కట్టడి చేయడంతో అఫ్గాన్ స్కోరు బోర్డు నెమ్మదిగా సాగింది. క్రీజులో సెటిల్ బ్యాటర్ జద్రాన్ ఉన్నా అతడికి అండగా నిలిచేవాళ్లు లేకపోవడంతో స్కోరుబోర్డు వేగం పుంజుకోలేదు.

హష్మతుల్లాను స్టార్క్ బౌల్ చేశాక క్రీజులోకి వచ్చిన అజ్మతుల్లా (18 బంతుల్లో 22, 1 ఫోర్, 2 సిక్సర్లు) ఉన్నకొద్దిసేపు మెరుపులు మెరిపించాడు. అజ్మతుల్లాతో కలిసి నాలుగో వికెట్కు 37 పరుగులు జోడించిన జద్రాన్. హెజిల్వుడ్ వేసిన 44వ ఓవర్లో ఆఖరిబంతికి రెండు పరుగులు తీసి 131 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. తద్వారా వరల్ కప్లో అఫ్గాన్ తరపున సెంచరీ సాధించిన తొలి బ్యాటర్గా నిలిచాడు. ఆఖర్లో రషీద్ ఖాన్ మెరుపులు మెరిపించాడు. స్టార్క్ వేసిన ఆఖరి ఓవర్లో 4, 6, 6 బాదాడు.

## రష్మికకు మద్దతుగా నిలిచిన నాగ చైతన్య..




ఇటీవల సోషల్ మీడియాలో విడుదల అయిన రష్మిక మందన్నా ఫేక్ వీడియోపై సినీ ప్రముఖులు ఎంతో మంది ఆమెకు అండగా నిలుస్తున్నారు. ఈ విషయంపై మొదటగా బిగ్ బి అమితాబ్ బచ్చన్ స్పందించారు. ఫేక్ వీడియోస్ క్రియేట్ చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అలాగే తాజాగా టాలీవుడ్ నుంచి నాగ చైతన్య, మృణాల్ ఠాకూర్ మరియు చిన్మయి శ్రీపాద లాంటి వాళ్లు కూడా సోషల్ మీడియా ద్వారా రష్మికకు మద్దతు తెలిపారు.టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ దానిని దుర్వినియోగం చేస్తూ సదరు వ్యక్తుల పరువును బజారున పడేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై అందరూ స్పందించాలని, ఇలాంటి చర్యలను అరికట్టడానికి కఠినమైన చట్టాలను తీసుకురావాలని వారు అన్నారు. రష్మిక మందన్నా డీప్ ఫేక్ వీడియోపై నాగ చైతన్య సోషల్ మీడియా ద్వారా స్పందించాడు. టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్న తీరు చూస్తుంటే ఎంతో బాధగా ఉంది. ఇది భవిష్యత్తులో ఎక్కడికి దారి తీస్తుందో ఊహించుకుంటేనే ఎంతో భయమేస్తోంది. దీనిపై చర్యలు తీసుకోవాలి. ఇలాంటి వాటికి బాధితులవుతున్న వారిని రక్షించేందుకు కఠిన చట్టం తీసుకురావాలి. ధైర్యంగా ఉండు రష్మిక అని చైతన్య ట్వీట్ చేశాడు.అలాగే ఇన్స్టాగ్రామ్ స్టోరీ ద్వారా రష్మిక అంశంపై మృణాల్ ఠాకూర్ స్పందించింది. ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలి. అలాంటి వాళ్ల మనస్సాక్షి చచ్చిపోయినట్లు నాకు అనిపిస్తోంది. ధైర్యంగా మాట్లాడినందుకు రష్మికకు నా అభినందనలు. చాలా మంది దీనిపై ఇంకా మౌనంగా ఉన్నారు. ప్రతి రోజూ ఫిమేల్ యాక్టర్స్ ఫొటోలను ఇలా మార్ఫింగ్ చేస్తూ ఇంటర్నెట్లో రిలీజ్ చేస్తున్నారు ఓ సమాజంగా అస్సలు మనం ఎక్క డికి వెళ్తున్నాం. మేమూ మనుషులమే కదా. ఎవరూ దీనిపై ఎందుకు మాట్లాడటం లేదు. మౌనంగా ఉండ కండి అని మృణాల్ రాసుకొచ్చింది.ఇక సింగర్ చిన్మయి శ్రీపాద స్పందిస్తూ.. ఇలాంటి అంశాలపై దేశ వ్యాప్తంగా బాలికలు మరియు మహిళల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపింది. అప్పుడే వీటిని అరికట్టగలుగుతామని ఆమె చెప్పింది. తనకు మద్దతుగా నిలుస్తున్న వారికి రష్మిక కృతజ్ఞతలు చెప్పింది.

మనం సినిమా
manamcinema

## కేరళ బాట పడుతున్న ముద్దుగుమ్మలు..



పని చేయాలనే ఉద్దేశం ఉండాలే గానీ, అవకాశాలకు కొదవేం లేదిప్పుడు. అయితే నార్త్, అదీ లేకుంటే సౌత్, రిలీజ్ అయ్యే సినిమాలు, ఓటీటీ ప్రాజెక్టులు... అబ్బో... ఛాన్సులు చాలానే ఉన్నాయి. సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా అందరూ అలాంటి ఛాన్సులనే పట్టేస్తున్నారు. లేడీ లక్ అనుష్క శెట్టి త్వరలోనే మలయాళ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టను న్నారు. ఇంతకు ముందు ఆమె నటించిన సినిమాలు మల యాళంలో రిలీజ్ అయ్యేవి. అయితే ఇప్పుడు ఫస్ట్ టైమ్ ఆమె మల యాళంలో కథనార్లో నటించ డానికి యాక్సెప్ట్ చేశారు. పని చేయాలనే ఉద్దేశం ఉండాలే గానీ, అవకా శాలకు కొదవేం లేదిప్పుడు. అయి తే నార్త్, అదీ లేకుంటే సౌత్, రిలీజ్ అయ్యేలు, ఓటీటీ ప్రాజెక్టులు... అబ్బో... ఛాన్సులు చాలానే ఉన్నాయి. సీనియర్స్, జూనియర్స్ అనే తేడా లేకుండా అందరూ అలాంటి ఛాన్సులనే పట్టేస్తున్నారు. లేడీ లక్ అనుష్క శెట్టి త్వరలోనే మలయాళ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారు. ఇంతకు ముందు ఆమె నటించిన సినిమాలు మలయాళంలో రిలీజ్ అయ్యేవి. అయితే ఇప్పుడు ఫస్ట్ టైమ్ ఆమె మలయాళంలో కథనార్లో నటించడానికి యాక్సెప్ట్ చేశారు. లన్నీ పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న ఈ తరుణంగా కేరళలో హారర్ థ్రిల్లర్ చేయడం ఎగ్జయిటింగ్గా ఉందని అంటున్నారట స్వీటీ.



## సారా అలీఖాన్ పొట్ట తెగ పెరిగిపోతుందట..



సారా అలీ ఖాన్ తన ఫిట్‌నెస్ విషయంలో తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఆమె ఫిట్‌నెస్ గురించి చాలా మందికి తెలుసు. తాను తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. విహారయాత్రలో తిని, తాగి పొట్ట బయటకు వచ్చినట్లు ఆ ఫోటోలో చూపింది. దీంతో పాటు 2 వారాల పాటు కష్టపడి మళ్లీ రూపు సంతరించుకున్నట్లు క్యాప్షన్ ఇచ్చారు. మనీష్ మల్హోత్రా దీపావళి పార్టీలో సారా అలీ ఖాన్ అద్భుతంగా కనిపించింది. ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో చూసిన నెటిజన్లు తెగ లైక్ చేస్తున్నారు. పార్టీ తర్వాత సారా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక రహస్యాన్ని వెల్లడించింది. 2 వారాల క్రితం తన కడుపు పొడుచుకు వచ్చిందని చెప్పింది. కష్టపడి మళ్లీ తన పాత రూపు తెచ్చుకున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఆమె పోస్టులో రాస్తూ.. ఈ చిత్రాన్ని అప్లోడ్ చేయడంలో నేను చాలా అసౌకర్యంగా ఉన్నాను, కానీ నేను 2 వారాల్లో దాన్ని పరిష్కరించినందుకు గర్వపడుతున్నాను. బరువు సమస్య ఎప్పుడూ నాకు కష్టమే. బై-బై హాలిడే కేలరీలు. అంటూ రాసుకొచ్చింది. సారా అలీ ఖాన్ పీసీఓఎస్‌తో బాధపడుతున్నారు. గ్లామర్ ఇండస్ట్రీలోకి రాకముందు జంక్ ఫుడ్ ఎక్కువగా తినేది. సారా చాలా ఇంటర్వ్యూలలో తన బరువు 96 కిలోలు అని చెప్పింది. సారా తన ఆహారాన్ని మార్చుకోవడం, వ్యాయామం సహాయంతో బరువు తగ్గింది. సారా ఇటీవల కేదార్‌నాథ్‌కు వెళ్లింది. ఆమె తన సెలవుల్లో చాలా తిని తాగింది. ఇది ఆమె రీల్స్‌లో కూడా కనిపించింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.